Vol/సంపుటి: 1 | No./సంచిక: 298 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in శనివారం, 27 మే 2023

Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో

సీఎం జగన్ భేటీ

- ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ఏపీ సీఎం జగన్
- నిర్మలా సీతారామన్ తో 40 నిమిషాల పాటు సమావేశం
- పెండింగ్ నిధుల విడుదలపై కృతజ్ఞతలు
- మోదీ, అమిత్ షాల అపాయింట్ మెంట్ కోరిన సీఎం

న్యూఢిల్లీ,మే26(యదార్థవాది).ఏపీ సీఎం జగన్ ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఢిల్లీలో ఆయన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ను కలిశారు. ఇదితో సీఎం జగన్ 40 నిమిషాల పాటు సమావేశమయ్యారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, నిధులు, పలు ప్రాజెక్టుల మిగతా 2లో..

ఇక అమరావతి అందరిది

51,392 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన జగన్

అమరావతి మే 26(యదార్థవాది).ఎన్నికల వస్తున్న టైంలో చంద్రబాబు మరోసారి మోసం చేయడానికి వస్తారని సీఎం జగన్ ప్రజలను హెచ్చరించారు. గతంలో ఎప్పుడూ మంచి చేయని చంద్రబాబు మరిన్ని హామీలు ఇస్తారన్నారు. చంద్రబాబు హయాంలో ఒక్క సెంటు భూమి కూడా పేదలకు ఇవ్వలేదన్నారు. గతంలో కూడా భారీ హామీలు ఇచ్చి అన్ని వర్గాలను చంద్రబాబు మోసం చేశారని ధ్వజమెత్తారు. కొంత సంక్షేమం చేయాలన్న ఆలోచన గతంలో ఏ పాలకులకు రాలేదని సీఎం జగన్ అన్నారు. గతానికి నేటికీ మధ్య తేడాను గమనించాలన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం పేరుతో పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూనుకుంది. ఈ మేరకు అమరావతి వేదికగా ఏర్పాటు చేసిన సభలో శుక్రవారం ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రసంగించారు. రూ. 7లక్షల నుంచి రూ. 10 లక్షలు విలువ చేసే ఇంటిస్థలాలను పేద ప్రజలకు ఇస్తున్నాం. ఇవి ఇళ్ల పట్టాలు మాత్రమే కాదు. సామాజిక న్యాయ పత్రాలు. అమరావతి ఇక నుంచి సామాజిక అమరావతి, అందరి అమరావతి అవుతుందన్నారు. అమరావతిలోని ఆర్5జోన్‌లో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించారు. శుక్రవారం మందలం వెంకటాయపాలెం వద్ద ఏర్పాటు మిగతా 2లో..

ఓఆర్ఆర్ స్కాంలో కేసీఆర్, కేటీఆర్!

లిక్కర్ స్కాం కన్నా వేయి రెట్లు పద్దది: రేవంత్

లక్ష కోట్ల ఆస్తిని రూ.7 వేల కోట్లకు అమ్మేశారు

కేసీఆర్ అవినీతిపై కేంద్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలి

ఈడీ, సీబీఐలు ఏం చేస్తున్నట్లు

మీడియా సమావేశంలో మండిపడ్డ రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మే26(యదార్థవాది) రూ.లక్ష కోట్ల విలువైన ఔటర్ రింగ్‌రోడ్డును రూ.7వేల కోట్లకు తెగనమ్మారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కంటే ఓఆర్ఆర్ టోల్ స్కామ్ వెయ్యిరెట్లు పెద్దదని విమర్శించారు. శుక్రవారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓఆర్ఆర్ టోల్ స్కామ్‌పై కేంద్రం ఏం చేస్తోందని ప్రశ్నించారు. ఎందుకు వివారణ జరిపించట్లేదని నిలదీశారు. 30 రోజుల నిబంధనపై అర్వింద్ కుమార్ ఏం చెబుతారని ప్రశ్నించారు. ఒకవేళ నిబంధనలు ఏమైనా మార్చారా అ సమావారం ఏది,30 రోజుల్లో 25శాతం చెల్లించాలని ఒప్పందంలో ఉంది. ఇప్పటికీ ఐఆర్‌బీ ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు. నా ఆరోపణలపై బిఆర్ఎస్, బిజెపి నేతలు వివరణ ఇవ్వాలని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఓఆర్ఆర్ టోల్ టెండర్ ఢిల్లీ లిక్కర్ స్కాం కంటే వెయ్యి రెట్లు పెద్దదని రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. రూ. లక్ష కోట్ల ఆస్తిని కేవలం ఏడు వేల కోట్లకు కట్టబెట్టారని విమర్శించారు. ఈ ఓఆర్ఆర్ టోల్ స్కామ్‌లో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ పాత్రదారులు కాగా.. మాజీ సీఎస్ సోమేష్ కుమార్, అర్వింద్ కుమార్ సూత్రధారులన్నారు. హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్డు టీఓటీ టెండర్లు .కనీస ధర ప్రకటించకుండా పిలిచారని ఇది నిబంధనలకు విరుద్ధమని రేవంత్ రెడ్డి అన్నారు. ఓఆర్ఆర్ మాస్టర్ ప్లాన్ అనుసరించి ఏ టెండరు పిలవాలన్నా 2031 లోనే పిలవాలన్నారు. కాని ఓఆర్ఆర్ టెండరును 30 ఏండ్లకు కట్టబెట్టారని ఆరోపించారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ మొదట్లో కఠిన నిబంధనలతో రూపొందించారని..అయితే కల్వకుంట్ల కవిత, ఇతర సౌత్ లీడర్ల పాలసీలో మార్పులు చేసి పందలకోట్లు దోచుకున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. లిక్కర్ పాలసీని తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నంలో సీఎం కేజ్రీవాల్ కు రూ.100 కోట్ల ముడుపులు ఇచ్చారన్న ఆరోపణలపై ఎమ్మెల్సీ కవిత సీబీఐ విచారణ ఎదుర్కొంటున్నారని చెప్పారు. అయితే ఓఆర్ఆర్ టెండర్ల విషయం లక్ష కోట్లకు సంబంధించినదని.. అంత విలువైన ఆస్తిని కేవలం రూ. 7,300 కోట్లకు అమ్ముకున్నారని ఆరోపించారు. దీంతో పోలిస్తే ఢిల్లీ లిక్కర్ స్కాం చాలా చిన్నదని రేవంత్ పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా 30 ఏళ్లకు టెండర్ కట్టబెట్టడంపైనా కేంద్రం స్పందించడం లేదన్నారు. దేశంలో ఎక్కడైనా 15, 20 ఏళ్లకు టెండర్లు పిలుస్తారేగాని తెలంగాణ ప్రభుత్వం లక్ష కోట్ల విలువైన మిగతా 2లో..

పాలిసెట్ ఫలితాల విడుదల

పరీక్షల్లో 82.17 శాతం ఉత్తీర్ణత నమోదు

హైదరాబాద్,మే 26 (యదార్థవాది) టీఎస్ పాలిసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్‌లోని సాంకేతిక భవన్‌లోని తన కార్యాలయంలో నవీన్ మిట్టల్ ఫలితాలను ప్రకటించారు. పరీక్షల్లో 82.17 శాతం ఉత్తీర్ణత మిగతా 2లో..

నేడు కేసీఆర్‌తో కేజ్రీవాల్ భేటీ

హైదరాబాద్ మే26(యదార్థవాది) ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై మరో పోరాటానికి సిద్ధమయ్యారు. కేంద్రం తెచ్చిన ఆర్డినెన్స్‌పై పోరాటం చేసేందుకు విపక్షాల మద్దతు కూడగడుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో అరవింద్ కేజ్రీవాల్ మిగతా 2లో..

బోనాల పండగకు రూ.15 కోట్లు విడుదల

- జూన్ 22నుంచి బోనాల ఉత్సవాలు
- జులై 9న సికింద్రాబాద్ మహంకాళి బోనాలు
- గోల్కొండ ఉత్సవాలతో సందడి ప్రారంభం

హైదరాబాద్ మే26(యదార్థవాది)నగరంలో ఆషాఢ బోనాల తేదీలు ఖరారయ్యాయి. జూన్ 22న గోల్కొండ కోటలోని జగదాంబికా మహంకాళి అమ్మవారికి తొలిబోనంతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ విషయాన్ని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. హైదరాబాద్ మిగతా 2లో..

యధాతథంగా పార్లమెంట్ ప్రారంభోత్సవం

- విచారణకు తిరస్కరించిన సుప్రీం కోర్టు
- పిల్ వేసినందుకు సుప్రీం అసహనం
- ప్రారంభోత్సవ ఏర్పాట్లలో స్పీకర్ కార్యాలయం

న్యూ ఢిల్లీ మే26 (యదార్థవాది) కొత్త పార్లమెంట్‌ని ప్రధాని మోదీ ప్రారంభించడాన్ని సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ని సుప్రీంకోర్టు తిరస్కరించింది. పార్లమెంట్‌ని రాష్ట్రపతి మిగతా 2లో..

కేసీఆర్ తీరుతో తెలంగాణకు నష్టం

బీఆర్ఎస్ రాకున్నా పార్లమెంట్ ప్రారంభోత్సవం ఆగదు

సచివాలయం ప్రారంభోత్సవానికి గవర్నర్‌ను ఎందుకు పిలవలేదో చెప్పాలి

కేసీఆర్‌పై మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్ మే26(యదార్థవాది) సచివాలయం ప్రారంభోత్సవానికి గవర్నర్‌ను ఎందుకు అహ్వానించలేదో చెప్పాలని సీఎం కేసీఆర్ పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ రాకపోతే పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవం ఆగిపోతోందా? అని ప్రశ్నించారు. ట్విన్ టవర్స్ శిలాఫలకంపై స్థానిక ఎంపీనైన తన పేరు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌తో సీటులు చెప్పించుకునే పరిస్థితుల్లో బీజేపీ లేదన్నారు. పార్లమెంట్ నూతన భవనం ప్రారంభోత్సవంపై ప్రతి పక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని కిషన్ రెడ్డి అన్నారు. కేంద్రం నిర్మిస్తూంటే సమావేశాలకు సీఎం కేసీఆర్ హాజరు కాకపోవటం బాధ్యతా రాహిత్యమన్నారు. రేపటి నీతి మిగతా 2లో..

మొదటిపేజీ తరువాయి..

బ్రోపర్ మరియు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఓ లాయర్ పిటిషన్ వేశారు. పిటిషన్ లిస్టింగ్ ఇది ఉన్నప్పటికీ సరోన్నతన్యాయస్థానం విచారణకు అంగీకరించలేదు. పైగా ఇలాంటి పిటిషన్ వేసినందుకు అసహనం వ్యక్తం చేసింది. 'ఇలాంటి పిటిషన్ వేసినందుకు మేమెందుకు మీకు ఫైన్ వేయకూడదు..!? అని వ్యాఖ్యానించింది. విచారణ సమయంలో రర్యానసం అసహనానికి గురైంది. ఈ విషయంలో జోక్యం చేసుకోమని తేల్చి చెప్పింది. ఇది సుప్రీంకోర్టు కలగజేసుకోవాల్సిన విషయం కాదని స్పష్టం చేసింది. రాజ్యాంగపరాంగ అదనేత రాష్ట్రపతి అవుతారు. అదే పని పాలనా పరమైన విషయాలకోత్తే వస్తే వారికి చీఫ్ ప్రధాని మాత్రమే అవుతారు. ఇందులో విచారించాల్సినంత విషయం ఏమీ కనిపించడం లేదు. అందుకే పిటిషన్ తిరస్కరిస్తున్నాం అని సుప్రీంకోర్టు పేర్కొంది. సుప్రీంకోర్టు వ్యాఖ్యల తరవాత పిటిషనర్ ఈ పిటిషన్‌ని విత్‌డ్రా చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. అయితే, సాలిసిటర్ జనరల్ మాత్రం దీన్ని పెద్దగా అనక్కి చూపలేదు. ఇప్పుడు పిటిషన్ విత్‌డ్రా చేసుకుంటే, మళ్లీ హైకోర్టుకి వెళ్లారని అన్నారు. 'హైకోర్టుకి వెళ్లి మళ్లీ ఇదే పిటిషన్ వేస్తారా..?' అని ప్రశ్నించారు. అందుకు పిటిషనర్ 'లేదు' అని సమాధానమిచ్చారు. ఆ తరవాతే పిటిషన్ విత్‌డ్రా చేసుకునేందుకు అనుమతిస్తారు. కొత్త ప్రాసెంబలీ రాష్ట్రపతి బ్రోపర్ మరియు ప్రారంభించాలని ఓ న్యాయవాది సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. పార్లమెంటులో రాష్ట్రపతికి తగిన గౌరవం కల్పించాలి అ పిటిషనర్లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతిని ఆహ్వానించ కుండా లోక్‌సభ సెక్రటేరియట్ రాజ్యాంగ విలువల్ని కించపరిచారని ఆరోపించారు. లాయర్ జయసుకీన్ ఓ పిటిషన్ వేశారు. ఇప్పటికే 19 పార్టీలు తాము హాజరు కావడం లేదని లేఖ రాశాయి. రాష్ట్రపతి బ్రోపర్ మరియు చేత మాత్రమే పార్లమెంటరీ ప్రారంభించి చేయించాలని డిమాండ్ చేశాయి. కాని, పిటిషన్ మాత్రం దీన్ని పైన్ గట్టిగానే వాదిస్తోంది. అనవసరంగా రాజకీయం చేస్తున్నారని మండి పడుతోంది. ఆసాం ముఖ్యమంత్రి ఈ అంశంపై హిమంత బిశ్వశర్మ మండిపడ్డారు. ప్రతీది రాజకీయం చేస్తారా అంటూ అసహనం వ్యక్తం చేశారు. వరుస ట్వీట్లలో ఫైర్ అయ్యారు. అయితర్మ రామమందిర ప్రారంభోత్సవాన్ని బైకాట్ చేస్తారా అని ప్రశ్నించారు. ఈ ప్రతిపక్షాల్ని పార్లమెంట్ ప్రారంభోత్సవాన్ని బైకాట్ చేశాయి. రేపు అయోధ్యలోని రామ మందిర నిర్మాణ ప్రారంభోత్సవాన్ని బైకాట్ చేస్తారా అని ఆసోం సీఎం హిమంత బిశ్వ శర్మ ప్రశ్నించారు. ఇదిలా వుంటే భారతదేశ సూత్రధార్లుగా పార్లమెంటు భవనం ప్రారంభోత్సవాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, స్పీకర్ ఓం బిర్లాలనైన 28వ తేదీన ప్రారంభించనున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం రెండు దశలుగా ఉండబోతోంది. తొలుత పూజాకార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం ఆ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులంతా లోక్‌సభ, రాజ్యసభ ప్రాంగణాలను పర్యవేక్షిస్తారు. కార్యక్రమంలోని రెండో భాగం రాజ్యసభ ఛాంబర్ లో జాతీయగీతాలాపనతో మధ్యాహ్నం ప్రారంభమవుతుంది. అయితే, అధికారికంగా మాత్రం ఈ వివరాలు ప్రకటించలేదు. పార్లమెంటులోని మహాత్మాగాంధీ విగ్రహం సమీపంలో ఏర్పాటు చేసే పందిరిలో సంప్రదాయ పూజలు, హోమంతో కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఇందులో ప్రధాని మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్, సీనియర్ మంత్రులు పాల్గొంటారు. పూజాకార్యక్రమ మాలు పూర్తిగానాగే ఇందులో పాల్గొనే ప్రముఖులకా కలిసి లోక్‌సభ, రాజ్యసభ ప్రాంగణాలను పరీక్షిస్తారు. లోక్‌సభ ఛాంబర్‌లో స్పీకర్ కుర్చీ పక్క పవిత్రమైన రాజదండాన్ని (సెంగోల్) ప్రతిష్ఠిస్తారు. తమిళనాడుకు చెందిన వేద పండితులు, ఒరిజినల్ సెంగోలను రిప్లికా చేసిన స్వర్ణకారులు పాల్గొని, పూజాదికాలు నిర్వహించిన అనంతరం ఈ రాజదండాన్ని అమర్చనున్నారు. ఉదయం 9.30 గంటల కల్లా తొలి విడత ప్రారంభోత్సవ కార్యక్రమం పూర్తవుతుంది. మధ్యాహ్నం రెండో విడత కార్యక్రమం మొదలవుతుంది. మధ్యాహ్న కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ ప్రసంగం ఉంటుంది. రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌కర్ తరువాత అతిథులను సందేశాన్ని ఆయన చదివి వినిపిస్తారు. రాష్ట్రపతి బ్రోపర్ మరియు తీతీపూర్వక సందేశాన్ని కూడా ఇదే సందర్భంగా సభలో వినిపిస్తారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని 75 రూపాయల నాణెన్ని, ఒక స్మారక తపాలా బిళ్లను ప్రధానమంత్రి విడుదల చేస్తారు. కార్యక్రమాన్ని మూగిస్తూ లోక్‌సభ సెక్రటరీ జనరల్ 'టట్ అవ్ ఛాల్స్' వెబుతారు. పార్లమెంటు భవనం ప్రధాన ఆర్కిటెక్ట్ విమల్ పటేల్, సాంకేతికవేత్త రతన్ టాటా, పలువురు సినీ, క్రీడా ప్రముఖులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. 25 రాజకీయ పార్టీలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు ప్రకటించాయి. ఎన్డీయే భాగస్వామ్య పార్టీలైన అన్నాడీఎంకే, అప్నాదళ్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా, శిరోమణి పెండే వర్గం, ఎన్ఆర్సీ, ఎన్ఎల్ఎఫ్ పార్టీలు ఇందులో పాలు పంచుకోనున్నాయి.

బోనాల పండగకు 15 కోట్లు విడుదల

మొదటిపేజీ తరువాయి..

బోంచెపల్లిలో హరిత పార్కులో బోనాల ఏర్పాట్లపై మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, ఇంద్రకరణ్ రెడ్డి, మల్లారెడ్డి సమక్షా సమావేశం నిర్వహించారు. 22వ గోల్కొండలో ఆషాఢ బోనాలు ప్రారంభమవుతాయని, జులై 9న సికింధ్రాబాద్ మహంకాళి బోనాలు, జూన్ 10న రంగం నిర్వహిస్తామని మంత్రి తలసాని తెలిపారు. జులై 16న ఓల్డ్ సిటీ బోనాలు, 17న ఉమ్మడి దేవాలయాల అర్చనులతో ఊరేగింపు జరగనుందన్నారు. బోనాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 15 కోట్లు జీఓయిచిందని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోనాల ఉత్సవాలను సీఎం కేసీఆర్.. రాష్ట్ర పండుగగా ప్రకటించారని మంత్రి తలసాని చెప్పారు. తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటే చెప్పే విధంగా బోనాల ఉత్సవాలు జరుగుతున్నాయని తెలిపారు. హైదరాబాద్ బోంచేపల్లిగా పాతిన పలోలాలలో బోనాల ఏర్పాట్లపై మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, ఇంద్రకరణ్ రెడ్డి, మల్లారెడ్డి సమక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మేయర్ విజయలక్ష్మి , డీజీపీ అంజనీ కుమార్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ.. జూన్ 22వ గోల్కొండలో ఆషాఢ బోనాలు ప్రారంభమవుతాయని చెప్పారు. జులై 9న సికింధ్రాబాద్ మహంకాళి బోనాలు వచ్చే 10న రంగం నిర్వహిస్తామని తెలిపారు. జులై 16న ఓల్డ్ సిటీ బోనాలు, 17న ఉమ్మడి దేవాలయాల అర్చనల్లో ఊరేగింపు ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోనాల ఉత్సవాలను సీఎం కేసీఆర్ రాష్ట్ర పండుగా ప్రకటించారని చెప్పారు. మన సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పే విధంగా బోనాల ఉత్సవాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ.. జూన్ 22న గోల్కొండలో ఆషాఢ బోనాలు ప్రారంభమవుతాయని చెప్పారు. జులై 9న సికింధ్రాబాద్ మహంకాళి బోనాలు వచ్చే 10న రంగం నిర్వహిస్తామని తెలిపారు. జులై 16న ఓల్డ్ సిటీ బోనాలు, 17న ఉమ్మడి దేవాలయాల అర్చనల్లో ఊరేగింపు ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోనాల ఉత్సవాలను సీఎం కేసీఆర్ రాష్ట్ర పండుగా ప్రకటించారని చెప్పారు. మన సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పే విధంగా బోనాల ఉత్సవాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ.. బోనాల నిర్వహణకు ప్రభుత్వం రూ.15 కోట్లు జీఓయిచిందన్నారు.

సీఆర్‌డీఏ పరిధిలో ఇళ్ళ పట్టాల పంపిణీ

విజయవాడ,మే26(యదార్థవాది):సీఆర్‌డీఏ పరిధిలోని అమరావతి ప్రాంతంలో ఇళ్ళపట్టాలను పంపిణీ చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అపూర్వమైన గౌరవం ఇవ్వడం చారిత్రాత్మకమైన సంఘటనగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు.సీఆర్‌డీఏ పరిధిలోని అమరావతిలో ఆర్ 5 జోన్ నందు పేదలకు మంజూరైన ఇళ్ళ స్థలాల పట్టాల పంపిణీను శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారు మందలం వెంకట పాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం పీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీఆర్‌డీఏ ప్రాంతంలో పేద ప్రజలకు ఇళ్ళ స్థలాలను మంజూరు చేసి పట్టాలను పంపిణీ చేయడం భవిష్యత్‌లో చారిత్రాత్మకమైన నిర్ణయంగా నిలిచిపోతుందన్నారు. సీఆర్‌డీఏ పరిధిలోని ఆర్ 5 జోన్ నందు 14 లేఅవుట్లలో ఎన్‌టి ఆర్ జిల్లాకు చెందిన 27,031 మంది మహిళల పేరున పట్టాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందులో టిసి వర్గానికి చెందిన 14,710, ఎస్సీ వర్గానికి చెందిన 2,334, ఎస్టీ వర్గాలకు చెందిన 409 మంది, ఇతర వర్గాలకు చెందిన 9,558 మంది లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. సీఆర్‌డీఏ పరిధిలో పేద మహిళల పేరున లక్షరాది రూపాయల ఎలవ గల భూములలో ఇళ్ళ పట్టాలను కేటాయించడం సాధారణమైన విషయం కాదన్నారు.పేదలకు మంజూరు చేసిన లేఔట్లు వర్షకు వారం రోజులలో లబ్ధిదారులను తీసుకుని వెళ్ళి ఆ ప్రాంతంలోనే జియా ట్యాగింగ్ చేసి పట్టాలను అందజేసి లబ్ధిదారుల నుండి అప్రూవ్ తీసుకోనున్నామన్నారు. లేఔట్లలో నిర్మించే హౌసింగ్ కాలేజీలో గృహాలను నిర్మించుకునేందుకు లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పట్టాల పంపిణీ కార్యక్రమానికి వచ్చేసిన పేద మహిళల మూతాలలో సంతోషం వెల్లివిరిసిందని ఇంతటి ప్రాముఖ్యమైన ప్రాంతంలో సొంత ఇళ్ళు నిర్మించుకుంటున్నామనే భావనతో ఒకింత విస్మయాన్ని వ్యక్తం చేస్తూ లబ్ధిదారులు ఒకరొకొకరు అనందాన్ని పంచుకుంటున్నారన్నారు. జిల్లాకు చెందిన 27 వేల మంది మహిళలకు ఒకే రోజు సొంత ఇంటి కలను నేరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేరు హృదయాలలో నిలిచిపోనున్నారని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లారావు తెలిపారు.

నేడు కెసిఆర్‌తో కేజ్రీవాల్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

శనివారం ఢిల్లీ కానున్నారు. ఢిల్లీలో అధికారుల ఐదిల్, సోర్సింగ్‌లపై కేంద్రం ఆర్డినెన్స్ తీసుకువచ్చిన నంగతి తెలిసినదే. ఈ ఆర్డినెన్స్‌ను పార్లమెంట్‌లో వ్యతిరేకించాలని పినజ్జాలను కేజ్రీవాల్ కోరుతున్నారు. ఈ విషయమై కేజ్రీవాల్ ఇప్పటికే నెన్ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ థాకరేలతో కలిసి చర్చించారు. తాజాగా శనివారం హైదరాబాద్‌కు ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ రానున్నారు. శనివారం తెలంగాణ సీఎం కేసీఆర్‌తో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సమావేశం కానున్నారు. ఢిల్లీ రాష్ట్రంలోగ 'గ్రూప్'ఏ అధికారుల పోస్టింగ్, బదిలీల కోసం ప్రత్యేకంగా ఓ అథారిటీని ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా మద్దతు కూడగట్టేందుకు ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ యత్నిస్తున్న నేపథ్యంలో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సీఎం అంటి ఫునర్ నిర్వాణ మనులపై దృష్టి సారించారు. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ బంగ్లా పునరుద్ధరణపై ఫిబ్రవరి నివేదిక ఎలిజి సక్రేనాకు అందింది. 2020వ సంవత్సరం మార్చిలో అప్పటి పీడబ్ల్యూడీ మంత్రి సీఎం ఐంట్లో అరనప్ప నానా ఏర్పాట్లను ప్రతిపాదించారు. ట్రాయింగ్ రూమ్, రెండు మీటింగ్ రూమ్‌లు, 24 మంది కెపాసిటీ ఉన్న డైనింగ్ రూమ్ పునర్నిర్మించడం దాన్లా ప్రస్తుతం అదనంగా చేర్చారు. ఢిల్లీ ప్రభుత్వ ఫిబ్రవరి 2021న లెఫ్టినెంట్ గవర్నర్‌కు సమర్పించిన వాస్తవ నివేదిక ప్రకారం ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అధికారిక నివాసం పునరుద్ధరణకు మొత్తం రూ.52.71 కోట్లు వెచ్చించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. రూ.52.71 కోట్లలో ఇంటి నిర్వాణానికి రూ.33.49 కోట్లు, ముఖ్యమంత్రి శాంఖ్య కార్యాలయానికి రూ.19.22 కోట్లు ఖర్చు చేసినట్లు ప్రజావనుల శాఖ రికార్డులను ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది. బాతరేయ జనతా పార్టీ గత శొమ్మిదేళ్లుగా కేజ్రీవాల్ ప్రతిష్టను దిగజార్చడానికి చేసిన అన్ని ప్రయత్నాలలో పినజ్జాల తరువాత, ఇప్పుడు ముఖ్యమంత్రి నివాసాన్ని లక్షంగా చేసుకోవడం దురదృష్టకరం అని ఆమ్ ఆద్మీ పార్టీ ఒక ప్రకటనలో పేర్కొంది. ముఖ్యమంత్రి అధికారిక నివాసాన్ని పునరుద్ధరించడంలో అవకతవకలు జరిగాయన అరోపణలు వెల్లువెత్తడంతో పాటు మారియా ద్వారా వెలుగులోకి వచ్చిన ఎలిజి పీతో నక్కిన సంలంధిత ఫైళ్లన్నింటినీ భద్రపరచ వాస్తవ నివేదికను సమర్పించాల్సందిగా ప్రధాన కార్యదర్శి నరేష్‌కుమార్‌ను ఏప్రిలిలో ఆదేశించారు. ప్రత్యేక కార్యదర్శి వైపిఎకె రాజశేఖర్ సంతకం చేసిన నివేదికను ఎల్‌జికి సమర్పించారు. కొవిడ్'19 మహమ్మారి సమయంలో ఆర్థిక శాఖ 2020 ఆర్డర్‌కు వ్యతిరేకంగా నిర్వాణ పనులు చేశారని బీజేపీ ఆరోపించింది.

ఓఆర్ఆర్ స్కాంలో

కేసీఆర్, కేటీఆర్!

మొదటిపేజీ తరువాయి..

ఓఆర్ఆర్ సు 30 ఏళ్ల లీజుకు రాసిచ్చేసిందన్నారు. ఓఆర్ఆర్ టీఓటీ టెండర్ ఒప్పందం 2023 ఏప్రిల్ 27న చేసుకున్నారని, టెండర్లు ఆమోదించి మే 26న తేదీకి 30 రోజులు పూర్తయ్యాయని రేవంత్ రెడ్డి వెల్లడించారు. అయితే రూ.7,300 కోట్లుకే 25 శాతం అంటే రూ.1800 కోట్లు ప్రభుత్వానికి సంస్థ చెల్లించాల్సి ఉందని రేవంత్ రెడ్డి వివరించారు. కానీ ఇప్పటి వరకు ఆ సంస్థ ప్రభుత్వానికి ఒక్క రూపాయి కూడా చెల్లించలేదన్నారు. ఈ 30 రోజుల నిబంధనపై ఐఏఎస్ అర్వింద్ కుమార్ చెబుతారని రేవంత్ నిలదీశారు. ఐఆర్బీ సంస్థ ఇప్పటిలో ఒప్పందాన్ని తుంపివేయాలని రేవంత్ రెడ్డి సృష్టం చేశారు కానీ ప్రభుత్వం మాత్రం దీనిపై స్పందించడం లేదని నిలదుసలను తుంపివేయాలని సంస్థపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. టెండరు నిబంధనలు మార్చి ఆంటే ఆ విషయాన్ని అయినా చెప్పాలని నిలదీశారు. అయితే ఇంత జరూరుగాగానే రోపీడీ జరుగుతుంటే వీజీకే నేతలు ఎందేన్నుగారు ప్రశ్నించారు. తెలంగాణలో ఇంత పెద్ద స్కాం జరుగుతుంటే కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు మౌనంగా ఉన్నారని.టీడీ, సీపీఐ నాదులు ఎందుకు నిర్వహించడంలేదని ప్రశ్నించారు. ప్రస్తుతం హైకోర్టుకు సెలవులు అయి సందున.. తర్వాత పిల్ రాఖలు చేస్తామని ప్రకటించారు.

ఇక అమరావతి అందరిది

మొదటిపేజీ తరువాయి

చేసిన వేయికన్నా నుంచి లబ్ధిదారులకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తారు. అక్కడే నిర్మించిన టిడ్కో ఇళ్లను కూడా లబ్ధిదారులకు అందజేస్తారు. సీఆర్డీఏ పరిధిలోగ నిడుదురు, కృష్ణరాయపాలెం, నవులూరు, ఐనవోలు, మందడం, కురగల్లు, యర్రబాలెం, పిచ్చుకలపాలెం, బోరుపాలెం, నెక్కల్లు, అనంతవరంలో 51,392 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నాం. ఈ లబ్ధిదారులంతా ఎన్టీఆర్, గుంటూరు జిల్లాకు చెందినవారు. వీరికి ఒక్కొక్కరికి సెంటు స్థలాన్ని ఇండి కోసం ఆంధ్రిస్తుంది ప్రభుత్వం. మొత్తం 25 లేఅవుట్లలో పైట్టు కేటాయించింది ఈ సంవత్సరంలోనే. ఇప్పటికే ఇళ్ల స్థలాలు ఇస్తామని సుప్రీం కోర్టుకు తెలిపాం. ఇప్పటికే ఇళ్ల స్థలాలు ఇస్తామని సుప్రీం కోర్టుకు చెప్పాం. ఇప్పటికే ఇళ్ల పట్టాలు ఇస్తున్నాం. అర్హులు అయినవారికి ఇళ్ల స్థలాలు ఇస్తాం. ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రభుత్వం అంటుంటే రాక్షసులు సుప్రీం కోర్టుకు వెళ్లి అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఇలాంటి పనులు ఎక్కడా జరగలేదు. 50,793 మందికి ఇళ్ల స్థలాలు రిజిస్ట్రేషన్ చేసి ఇస్తున్నం. అవసరాలకోల్పిందన రేపటికి ఎప్పుడూ రుణమే ఉంటాం. ఈ ప్రాంతంలో గజం కనీసం 15 నుంచి 20 వేలు ఉంటుంది. అంటే ఏడు లక్షల నుంచి పది లక్షలు విలువ చేసే స్థలం పేదల పేరు మీద రిజిస్ట్రేషన్ జరుగుతుంది. ఇది వాళ్లకు ఇస్తున్నది హక్కులు మాత్రమే కాదు. సామాజిక న్యాయపు ఫలాలు కూడా ఇస్తున్నాం. ఇవన్నీ ఇదే అమరావతి సామాజిక అమరావతి అవుతుంది. మన అందరి అమరావతి అవుతుందని జగన్ అన్నారు.

వెళ్లి అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఇలాంటి పనులన ఎక్కడా జరగి ఉండదు.

సివిల్ సర్వీసెస్ పరీక్షలకు ఏర్పాట్లు

అధికారులతో సమీక్షించిన పరిశీలకులు

విజయవాడ,మే26(యదార్థవాది):యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (యుపిఎస్సి) ఈనెల 28వ తేదీ ఆదివారం నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పరీక్ష కేంద్రాలను సిద్ధంగా ఉంచాలని పరీక్షల పరిశీలకులు యం.వి శేషగిరిబాబు అన్నారు. సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లపై శుక్రవారం నగరంలోని కలెక్టరేట్ వింగ్ వెంకయ్య సమావేశ మందిరంలో పరీక్షల పరిశీలకులు యం.వి. శేషగిరిబాబు ఆయా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, లైజనింగ్ ఆఫీసర్లు, సహాయ లైజనింగ్ ఆఫీసర్లు, వెన్నూ సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యం.వి. శేషగిరిబాబు మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ ఆదివారం నిర్వహించే యుపిఎస్సి ప్రిలిమినరీ పరీక్షకు 12,359 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి 11:30 గంటల వరకు, పేపర్'1 పరీక్షకు, మధ్యాహ్నం 2:30 గంటల నుండి 4:30 గంటల వరకు పేపర్'2 పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో నిర్వహించే ఈ పరీక్షలకు నగరంలో 29 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి 1,174 మంది ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందన్నారు. పటమట కెపిసి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్షలు రాసే 55 మంది విభిన్నప్రతిభావంతుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షల నిర్వహణకు 29 మంది వెన్నూ సూపర్‌వైజర్లతో పాటు 29 మంది లైజన్ ఆఫీసర్లు, 85 మంది అసిస్టెంట్ సూపరింటెండెంట్లను నియమించడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని, వేసవిని దృష్టిలో ఉంచుకుని అవసరమైన త్రాగునీరు, ఫస్ట్‌ఎయిడ్ మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలలో చేసిన ఏర్పాట్లను ఒక రోజు ముందుగానే పరిశీలించుకోవాలన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలలోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, క్యాలిక్యులేటర్లు, మొబైల్‌ఫోన్లు, తీసుకురాకుండదన్నారు. ప్రతి కేంద్రంలోను పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, నిరంతరం విద్యుత్ సరఫరా ఉండాలని, ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు ముందుగానే చేరుకునే విధంగా ఆయా రూట్‌లలో బస్సులను నడిపే విధంగా ఏపిఎస్ ఆర్‌టిసి ఏర్పాట్లు చేసుకోవాలని పరీక్షల పరిశీలకులు యం.వి. శేషగిరిబాబు అన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లారావు మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు సహకరించిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లారావు మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు సహకరించిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లారావు అన్నారు.సీఆర్‌డీఏ పరిధిలోని అమరావతి ప్రాంతంలో ఇళ్ళపట్టాలను పంపిణీ చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అపూర్వమైన గౌరవం ఇవ్వడం చారిత్రాత్మకమైన సంఘటనగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లారావు అన్నారు.సీఆర్‌డీఏ పరిధిలోని అమరావతిలో ఆర్ 5 జోన్ నందు పేదలకు మంజూరైన ఇళ్ళ స్థలాల పట్టాల పంపిణీను శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారు మందలం వెంకట పాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం పీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీఆర్‌డీఏ ప్రాంతంలో పేద ప్రజలకు ఇళ్ళ స్థలాలను మంజూరు చేసి పట్టాలను పంపిణీ చేయడం భవిష్యత్‌లో చారిత్రాత్మకమైన నిర్ణయంగా నిలిచిపోతుందన్నారు. సీఆర్‌డీఏ పరిధిలోని ఆర్ 5 జోన్ నందు 14 లేఅవుట్లలో ఎన్‌టి ఆర్ జిల్లాకు చెందిన 27,031 మంది మహిళల పేరున పట్టాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందులో టిసి వర్గానికి చెందిన 14,710, ఎస్సీ వర్గానికి చెందిన 2,334, ఎస్టీ వర్గాలకు చెందిన 409 మంది, ఇతర వర్గాలకు చెందిన 9,558 మంది లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. సీఆర్‌డీఏ పరిధిలో పేద మహిళల పేరున లక్షరాది రూపాయల ఎలవ గల భూములలో ఇళ్ళ పట్టాలను కేటాయించడం సాధారణమైన విషయం కాదన్నారు.పేదలకు మంజూరు చేసిన లేఔట్లు వర్షకు వారం రోజులలో లబ్ధిదారులను తీసుకుని వెళ్ళి ఆ ప్రాంతంలోనే జియా ట్యాగింగ్ చేసి పట్టాలను అందజేసి లబ్ధిదారుల నుండి అప్రూవ్ తీసుకోనున్నామన్నారు. లేఔట్లలో నిర్మించే హౌసింగ్ కాలేజీలో గృహాలను నిర్మించుకునేందుకు లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పట్టాల పంపిణీ కార్యక్రమానికి వచ్చేసిన పేద మహిళల మూతాలలో సంతోషం వెల్లివిరిసిందని ఇంతటి ప్రాముఖ్యమైన ప్రాంతంలో సొంత ఇళ్ళు నిర్మించుకుంటున్నామనే భావనతో ఒకింత విస్మయాన్ని వ్యక్తం చేస్తూ లబ్ధిదారులు ఒకరొకొకరు అనందాన్ని పంచుకుంటున్నారన్నారు. జిల్లాకు చెందిన 27 వేల మంది మహిళలకు ఒకే రోజు సొంత ఇంటి కలను నేరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేరు హృదయాలలో నిలిచిపోనున్నారని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లారావు తెలిపారు.

అవినాశ్ రెడ్డి బెయిల్‌పై వాదనలు

నేడు సెబిఐ వాదనలు వినినున్న హైకోర్టు

హైదరాబాద్,మే26(యదార్థవాది): మాజీ మంత్రి వైఎస్ వివేకా సంచరెర్డి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్ రెడ్డి మందరన్న బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో వివారణ కొనసాగుతోంది.అవినాశ్‌రెడ్డి తరుపు న్యాయవాది వాదనలు ముగిశాయి. అవినాష్ రెడ్డి తరుపు న్యాయవాది ఉమామహేశ్వర్ రావు ఐదున్నర గంటల పాటు వాదనలు వినిపించారు. సునీతా రెడ్డి ఇంప్లీడ్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. సునీతా తరుపు లాయర్ రవిందర్ వాదనలు వినిపించారు. రేపు సీబీఐ వాదనలు వినిపాచిన హైకోర్టు తెలిపింది. వివేకా గండె పోటుతో చనిపోయారని చెప్పారు, రక్తపు వాంతులతో మృతి చెందినట్లు చెప్పారని, హత్య జరిగితే- గుండె పోటు అని ఎలా చెప్తారని సునీతారెడ్డి తరుపు న్యాయవాది వాదించారు. ఇందులో కుట్ర దాగి ఉందని, రాజారెడ్డి, గంగి రెడ్డి హోస్పిటల్ నుంచి వచ్చి కుట్ర చేశారని న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. ఈ పక్రియ జరగేటప్పుడు అవ

హయత్ నగర్, మే 26 (యదార్థవాది): ఎస్ఎన్ డీ జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి గడ్డి అన్నారం డివిజన్ పరిధిలో పర్యటించిన శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. శంకేశ్వర బజార్ పౌరుష శివగంగా సినిమా థియేటర్ పరిసర ప్రాంతాల్లో వరద ముప్పు నివారణ చర్యల విషయంలో పర్యటించిన శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. అధికారులతో కలిసి దేవిరెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో సింగోణి కాలనీ పై నుండి వచ్చే వరదనీరు శంకేశ్వర బజార్ శివగంగా సినిమా థియేటర్ పరిసర కాలనీల మీదుగా ప్రవహిస్తోందన్నారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఎలాంటి వరద ముప్పు సంభవించనా నివారించ గలిగే విధంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే కోదండరాంనగర్ రెడ్డి బ్రదర్స్ వీధుల్లో వరద ముప్పును కొంతమేర నివారించడం జరిగిందన్నారు. నియోజకవర్గ పరిధి అభివృద్ధి విషయంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా సత్వరం పనులు పూర్తిచేయాలని అధికారులను కోరారు. పనుల్లో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎన్ డి పీ వీఫ్ ఇంజనీర్ కిషన్ జీహెచ్ ఎంసీ చీఫ్ ఇంజనీర్ జియవర్ధన్ ఎల్బి నగర్ జోనల్ కమిషనర్ పంకజ అధికారులు ఛాన్సర్ రెడ్డి అశోక్ రెడ్డి గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ రమేష్ ముదిరాజ్ డివిజన్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ రెడ్డి శివకుమార్ పిక్కీ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని వివిధ గ్రామాలలో సునీల్ పరామర్శ

కమ్మర్పల్లి, మే 26 (యదార్థవాది): కమ్మర్ పల్లి మండల కేంద్రానికి చెందిన లింగాగౌడ్ కు గుండెనొప్పి రావడంతో స్టంట్ వేయడం జరిగింది. ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చిన ఆయనను ఆరోజు ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ ఆరోజు ఆయనను పరామర్శించి ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకున్నారు. ఉన్నారంకమ్మర్ పల్లి మండలం చౌట్పల్లి గ్రామానికి చెందిన గద్దం రేవంత్ %ంలో% ధర్మేందర్ వయసు 18 సంవత్సరాలు స్నేహితులతో కలిసి కమీర్ నగర్ గ్రామ శివారులో గల వ్యవసాయ భూమిలో ఉన్న బావిలోకి ఈత కొట్టడానికి వెళ్ళగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపి, ధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట సునీల్ సేన సభ్యులు ఉన్నారు.

గత ప్రభుత్వాలు సిక్కులను పట్టించుకోలే

సిక్కులకు పట్టభద్రిచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్

కెసిఆర్ కు మద్దతుగా నిలవాలి: ఎంపీ ఎమ్మెల్యే

రాజేంద్రనగర్, మే 26 (యదార్థవాది): దాదాపు నూటయాభై ఏళ్లకు పైగా ఏ ప్రభుత్వాలు పట్టించుకోని సిక్కులకు తగిన ప్రాధాన్యత కేసీఆర్ సర్కార్ ఇచ్చిందని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు డాక్టర్.జి.రంజిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ సిఖ్ దావుని కాలనీ వాసులకు ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమం రాజేంద్రనగర్ తహసిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్వో చంద్రశేఖర్ గౌడ్ అధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సిటిజ్ సప్లయ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ రవీందర్ సింగ్‌లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఏ మాత్రం పట్టించుకోని సిక్కులకు ఇళ్ళ స్థలాలకు పట్టాలిచ్చిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానిదేనన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ అర్బన్ చంద్రకళ అత్తాపూర్ కార్పొరేటర్ సంగీత గౌరీశంకర్ రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం

రాజేంద్రనగర్ గడ్డ మీద కమలం వికసించడం

భాయం: శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, మే 26 (యదార్థవాది): భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు మొదటగా మైలర్దేవపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పార్టీ కార్యాలయం గోరకు కమలం పువ్వు గుర్తును కలరుతో వెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బూత్ స్థాయి నుంచి నియోజక వర్గం వరకు ప్రతి ఒక్క కార్యకర్త తన ఇంటి గోడ పార్టీ కార్యాలయం పరిసరాల్లో కమలం పువ్వు గుర్తును గోడలపై కలరుతో వెయాలని పార్టీ శ్రేణులకు సూచించడం జరిగింది. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ తెలంగా ఎగరవేసి అన్ని ఆసెంబ్లీ స్థానాలను క్రైవంగ చేసుకోవడం ఖాయమని అలాగే రాజేంద్రనగర్ నియోజకవర్గం గడ్డ మీద కమలం వికసించడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో టీ.విజన్ అధ్యక్షుడు అడికే జనార్దన్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి టీ.సుధాకర్ రెడ్డి టీ.చిన్న శ్రీకాంత్ రెడ్డి మాజర్ పాండుయాదవ్ గణేష్ శివారెడ్డి అవినాశ్ సీహాల్ యాదవ్ చింటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుర్తించిన 28 కోట్ల రూపాయల పనులకు మొత్తం రూ. 21 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. తెలుగుతల్లి ఫ్లైఓవర్ పై వాహనాల రాకపోకలు అధిక వేగంతో ఉన్నాయని, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఎన్ ఎ డి ఫ్లైఓవర్ పై పంతెన మీదుగా దిగువక్ర వాహనాల నిషేధం దిశగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. త్రిండ రోటరీ లో మూత్రమే దిగువక్ర వాహనదారులు ప్రయాణం చేయాలని అన్నారు. జిల్లాలో రద్దీ ప్రాంతాల్లో గల కమర్షియల్ కాంప్లెక్సులలో సెల్లార్ పార్కింగ్ తప్పనిసరిగా ఉండాలని, లేనిచో కఠిన చర్యలు తీసుకోవాలని జిహెయంసి అధికారులకు ఆదేశించారు. దీనివలన రోడ్లపై కార్లు, బైకులు నిలుపుచేయకుండా నిరోధించవచ్చని అన్నారు. పలు రద్దీ కూడళ్ళ రోడ్ల వెడల్పు పనులు

ఘంటసాల మండలంలో వాలంటీర్లకు అవార్డులు

కృష్ణాజిల్లా, మే 26 (యదార్థవాది): ఘంటసాల మండల గ్రామ,వార్డు వాలంటీర్ల సేవల పురస్కార ప్రధానోత్సవం లో పాల్గొన్న శాసనసభ్యులు నింహాది. ఘంటసాలలో పెద్ద కళ్యాణ మండపంలో ఘంటసాల మండలం పరిధిలోని గ్రామ,వార్డు వాలంటీర్ల సేవలకు సత్కార చేదుకులు సేవామిత్రా,సేవా రత్న,సేవా వజ్ర పురస్కారాల ప్రధానోత్సవంలో శాసనసభ్యులు నింహాది రమేష్ బాబు,శ్రేకలబారు శాసనసభ్యులు దూల నాగేశ్వరావు పాల్గొన్నారు. అనంతరం శాసనసభ్యులు నింహాది మాట్లాడుతూ దాదాపు 25 సంత్సేమ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసే విషయంలో కులం, మతం, ప్రాంతం, రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అర్హత ప్రామాణికంగా పేదవాడికి మంచి చేయాలని మన జగనన్న పెట్టుకున్న నమ్మకం వాలంటీర్లని,ప్రభుత్వ పథకాలను ప్రజల గడప వద్దకు తీసుకెళ్లిన ఘనత మన జగనన్న మానస పుత్రికలు ఆయనకబువంటి వాలంటీర్ వ్యవస్థ దాని, ఇలాంటి వాలంటీర్ వ్యవస్థ దేశంలో ఎక్కడా లేదని,దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రజల గడప వద్దకే పాలన అందిస్తున్న ఘనత మన జగనన్నదని,వాలంటీర్లకు వందనం వరుసగా మూడో ఏడాది.ఉత్తమ గ్రామ,వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న,సేవా వజ్ర అవార్డుల ప్రధానం.విజయవాడలో ఏ

విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికాట్టాలి

ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి: మచ్చ రమేష్

రామడుగు, మే 26 (యదార్థవాది): రాష్ట్రంలో ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు కఠాశాలల్లో ఫీజుల పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం దన్నాన్నే డ్యేయంగా ప్రభుత్వ నిబంధనలు పక్కన పెట్టి ఇష్టానుసారంగా లక్షలాది రూపాయలు ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి నిలువు దోపిడీ చేస్తున్న సంబంధిత అధికారులు వారు ఇచ్చే ముడుపులకు ఆశపడి చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అన్ని వర్గాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందాలంటే వారు ఉన్నత చదువులు చదువుకోవాలన్న, అందరికీ విద్యా సమానంగా అందించాలనే సామాజిక బాధ్యతతో రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల పైన విద్యారంగం పట్ల అనుభవం ఉన్న వ్యక్తులను, మేధావులను, విద్యార్థి సంఘాలను పిలిచి వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం ఆమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా ఈ టెక్నో, ఒలంపియాడ్, ఇంటర్నేషనల్, ఐబి ల పేరుతో విద్యా సంస్థల యజమానులు విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షిస్తూ పాఠశాలలో అడ్మిషన్ చేయించుకుంటున్న, విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి నిబంధనలకు విరుద్ధంగా ఫీజుల దోపిడీ చేస్తున్న, అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యా సంస్థలపై, యజమానులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి లేని పక్షంలో విద్యాసంస్థలపై ప్రత్యేక్ష దాడులు చేసి ఫీజుల దోపిడీని అడ్డుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

మేధస్సుకు పదును పెట్టాలి

ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్

తాండూరు, మే 26 (యదార్థవాది): విద్యార్థులలో దాగి ఉన్న నేదస్సును పదును పెట్టడానికి నిరంతరంగా జరిగే ప్రక్రియనే బోధన అంటారని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ వెల్లడించారు. యాలాల మండల పరిధిలోని ముకుందాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేసిన పఠన శిబిరం కొనసాగుతుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా విద్యా డికారిణి రేణుకా దేవి హామీకి సూచనల ప్రకారం తమ పాఠశాలలో చేసిన పఠన శిబిరాన్ని ఈనెల మే రెండవ తేదీన మండల విద్యాధికారి సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. తమ సంకల్పాన్ని గ్రామ సర్పంచ్ శాంతి బాయి, ఉప సర్పంచ్ రాజు, విద్యా కమిటీ చైర్మన్ సాయన్న, గ్రామ పెద్దలు , సర్పంలు పిరందరూ కలిసి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో 80 మంది విద్యార్థులకు గాను, ప్రతి రోజు 50 మంది విద్యార్థులు పాఠశాలకు హాజరవుతున్నారని తెలిపారు. విద్యార్థులకు అల్పాహారాన్ని సైతం అందించడం జరుగుతుందని అన్నారు. తనతో పాటు ఉపాధ్యాయులు బి వెంకటేష్ ఒకరోజు విడిచి ఒక రోజు పాఠశాలకు చేరుకుని విద్యార్థులకు విద్యను బోధిస్తున్నారని, ముఖ్యంగా అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి, గ్రామస్తులు కనిత పఠన శిబిరం నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని వెల్లడించారు. తాను సైతం ఒక రోజు విడిచి ఒకరోజు పాఠశాలకు చేరుకుని పఠన శిబిరం నిర్వహించుకు ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. విద్యార్థులకు ఆటపాటలతోపాటు విద్యను బోధించడం జరుగుతుందని వివరించారు. విద్యార్థులు చదువుకున్నది మరిచిపోకూడదనే చేసిన పఠన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని స్పష్టంగా వివరించారు.

చంద్రగిరి బీజేపీ కార్యవర్గ సమావేశం

చంద్రగిరి, మే 26 (యదార్థవాది): రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు చంద్రగిరి మండల సమావేశాన్ని ఈరోజు మండల ఇంచార్జ్ మురళి రెడ్డి అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం తొండవాడ సాయిబాబా మందిరం వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాని కి ముఖ్యఅతిథిగా చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ మేడసాని పురుషోత్తమ నాయుడు జిల్లా ఓబీసీ మోర్చ కార్యదర్శి వెంకటేష్ యాదవ్ విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రగిరి మండల ఇంచార్జ్ తపసి మురళి రెడ్డి మాట్లాడుతూ మండల స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ బూత్ స్వశక్తీకరణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రతి పంచాయతీ లలో పీఠ్రనత తర్వలో బూత్ కమిటీలను పూర్తిచేయాలని సూచించడం జరిగింది, అలాగే ప్రధానమంత్రి మోడీ 9, సంవత్సరాల పరిపాలన పూర్తయిన సందర్భంగా చేపట్టవలసిన కార్యక్రమాలు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రత్నాకర్ నవీన్, వెంకట్రాంద్రి, రమేష్ యాదవ్, రవియాదవ్,మరియు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

దేవాలయానికి భారీ విరాళం

రాజేంద్రనగర్, మే 26 (యదార్థవాది): దేవాలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని బండ్లగూడా మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి అన్నారు. శ్రీనివాస యాదవ్ బ్యాంక్ కాంత నగర్ కాలనీవాసులు గాలి పోచమ్మ దేవాలయ నిర్మాణానికి రూ.51 వేల రూపాయలను విరాళంగా అందజేశారు.ఈమేరకు డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ దేవాలయ నిర్మాణానికి దాతలు సహకరించాలని కోరారు.

జమ్ములో.. శ్రీవారి ఆలయ మహా సంప్రోక్షణకు రండి

లెఫ్టినెంట్ గవర్నర్, కేంద్ర మంత్రికి టీటీడీ ఛైర్మన్ ఆహ్వానం

తిరుపతి, మే 26 (యదార్థవాది): జమ్ములో టీటీడీ నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయ మహాసంప్రోక్షణకు హాజరు కావాలని టీటీడీ ఛైర్మన్ వై సుబ్బారెడ్డి, జమ్ము కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ను ఆహ్వానించారు. ఢిల్లీ లో శుక్రవారం సాయంత్రం ఛైర్మన్ వీరిని కలసి మహాసంప్రోక్షణ ఆహ్వాన పత్రిక అందజేశారు. జూన్ 3వ తేదీ నుంచి 8 వ తేదీ వరకు జమ్ము శ్రీవారి ఆలయంలో మహా సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారికి వివరించారు. జూన్ 8వ తేదీ మహా సంప్రోక్షణ నిర్వహించి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించనున్నట్లు ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి చెప్పారు. ఛైర్మన్ వీరిద్దరినీ శాలువతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఇంధన పొదుపుపై అవగాహన కల్పించాలి

అబ్దుల్లాపూర్ మెట్, మే 26 (యదార్థవాది): మండల పరిషత్ కార్యాలయంలో యంపిడిఓ, మమతా బాయి ఆధ్వర్యంలో జరిగిన పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఫునరుద్భవీకృత ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ నుండి జిల్లా మేనేజర్ వేణు గోపాల్ పాల్గొని ఛానలితాల కోసం ఇంధన పొదుపు పిద ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్, నీటి, ఆహారాల వృద్ధాన్ని తగ్గించి ప్రస్తుత్ నాడకాన్ని నివేధించాలని, ఆరోగ్యకరమయిన జీవనశైలి పద్ధతులు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో యంపిఓ వినోద, టిఎస్ఆర్ఇడిసిఓ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎల్లయ్య, కార్యాలయ పర్యవేక్షకులు అజీమ్, ధనుంజయ్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ కు భూమి పూజ

కౌన్సిలర్ మాబి రెడ్డి వెంకట్ రెడ్డి

కీసర, మే 26(యదార్థవాది): సాయి మహిమ కాలనీ లో కమ్యూనిటీ హాల్ కు భూమి పూజ చేశారు. నాగారం మున్సిపల్ పరిధి 15వార్డు లోని సాయి మహిమ కాలనీలో కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన కు ముఖ్య అతిథిగా స్థానిక కౌన్సిలర్ మాబి రెడ్డి వెంకట్ రెడ్డి హాజరై పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ స్థానిక ప్రజల సౌకర్యార్థం కోసం కమ్యూనిటీ హాల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందంన్నారు. ఈ కార్యక్రమంలో సాయి మహిమా కాలనీ అధ్యక్షులు ప్రవీణ్,ఉపాధ్యక్షులు కృష్ణ కుమార్, కోశాధికారి ప్రణయ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

హాలియా/నూడ, మే 26 (యుదార్థవాది): హాలియా/నూడ డివిజన్ కామక్షి పురం కాలనీలో జెహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి తు క్రవారం హాలియా/నూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన సిన్నతంగా పర్యటించారు. వీధి నెంబర్ 1, 2, 3, 4, 5 లలో డ్రైనేజ్ సమస్యలు రోల్ ప్యాచ్ వర్క్స్ లు, వాటర్ పొల్యూషన్ సమస్యలను కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చి వినతి పత్రాలు అందజేశారు. కాలనీలో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెహెచ్ఎంసి ఏ ఈ సాయికిరణ్, వాటర్ వర్క్స్ ఏ ఈ రవీందర్, కాలనీ అధ్యక్షులు దుర్గేష్,నారాయణదాసు, రవి, శ్రీనివాస్, సుధాకర్, నరసింహ, తిరుపతి యాదవ్, హాలియా/నూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎల్లా వారి కాలనీవాసులు పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు వాక్సినేషన్

పెద్దపల్లి, మే 26 (యుదార్థవాది): హజ్ యాత్రకు వెళ్ళే యాత్రికుల కొరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వ్యాక్సినేషన్ శిభిరాన్ని పెద్దపల్లి శాసన సభ్యులు దాసరి మనోహర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్ళే యాత్రికులు వ్యాక్సిన్ కోసం హైదరాబాద్ కు వెళ్ళకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కేంద్రాలలో వ్యాక్సిన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం హర్షనీయం అని అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఈ శిబిరంలో (క్వాడ్రివాలెంట్ మెనింగోకోకల్ మెనిన్ జైటిస్) వ్యాక్సిన్, (సీజనల్ ఇన్ ఫ్లూఎంజా వ్యాక్సిన్), (టిఎల్ పోలియో వ్యాక్సిన్) లు 47 మందికి వేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దాసరి మమతా రెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శౌరయ్య, జిల్లా ఇమ్యూనైజెషన్ అధికారి డాక్టర్ పి. కృపాబాయి, ఫిజిషియన్ డాక్టర్ విరూపక్షం, కంటి వెలుగు నోడల్ అధికారి డాక్టర్. మహేందర్, వ్యాక్సిన్ కోల్డ్ చైన్ మేనేజర్ పి.రవిందర్, ఎన్.సి.డి. నోడల్ సూపర్ వైజర్ టి.రాజేషం, జిల్లా ఆసుపత్రి, నర్సింగ్ సూపరింటెండెంట్ వి.జమున, స్టాఫ్ నర్స్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నా భర్త ప్రాణాలు కాపాడండి

ఆదుకోవాలని మంత్రి కేటిఆర్ కు వేడుకోలు

ముస్తాబాద్, మే 26 (యుదార్థవాది): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పట్టణ కేంద్రానికి చెందిన లోకం రాజయ్య అనే అమాలి కార్మికుని ఆరోగ్యం ఒక సంవత్సర కాలంగా క్షీణించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. దాదాపు రెండు లక్షల రూపాయలు వెచ్చించి కరీంనగర్లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చూపించిన ఫలితంలేదని తెలిపారు.ఇంటి యజమాని ఆరోగ్యం క్షీణించడంతో తన భార్య కూలి పని చేస్తూ గత సంవత్సర కాలంగా అప్పులు చేసి హాస్పటల్ లో చూపించారని తెలిపింది.అప్పులు చేసి ఆరోగ్యాన్ని బాగు చేయించుకున్న స్థోమత లేక అమ్మ హస్తం కోసం ఎదురుచూస్తున్న లోకం రాజయ్య కుటుంబ సభ్యులు. మంత్రి కేటీఆర్,మండల ప్రజా ప్రతినిధులు,దాతలు ఆదుకోవాలని లోకం రాజయ్య కుటుంబ సభ్యులు వేడుకొన్నారు. దాతలు మానవత దృక్పథంతో స్పందించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఒక నిండు ప్రాణం కాపాడాలని సామాజిక కార్యకర్త చింతోజు బాలయ్య కోరారు.

ఓర్వలేకనే విమర్శలు: సుమతి

నిబంధనల ప్రకారమే ఇంటి నిర్మాణం: సర్పంచ్

ముస్తాబాద్, మే 26 (యుదార్థవాది): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మేజర్ గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సర్పంచి సుమతి మాట్లాడుతూ కొందరు వ్యక్తులు కావాలని ఉద్దేశంతో రాజకీయం కోసం నాపై అసవరమైన ఆరోపణలు చేస్తున్నారని వెల్లడించారు. ఇందులోనే భాగంగా తన భర్త పేరు మీద ఇంటి నిర్మాణ పనులు జరుగు తుండగా సెల్ బాక్స్ లేకుండా అక్రమ నిర్మాణాలు జరుపుతున్నారని దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే పంచాయతీ అనుమతితోనే ఇంటి నిర్మాణం పని చేపడుతుండో అక్రమ నిర్మాణాలని అడ్డుకోవడానికి కోసం ప్రయత్నిస్తున్నారని అని సర్పంచ్ వాపోయారు. అంతేకాకుండా కొందరు పార్టీ నేతలు సైతం పట్టణానికి సంబంధం లేని వారు కూడా ఈ విషయంలో తలదూర్చి అసవసరమైన రాద్ధాంతం చేస్తున్నారని అమె పేర్కొన్నారు. కానీ నిబంధన ప్రకారమే నిర్మిస్తున్నాను తప్ప ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టడం లేదని సంబంధించిన పత్రాలను చూపిస్తున్నట్లు అమె వెల్లడించారు.ం

వి వో ఏ లను ప్రభుత్వం వెంటనే రెగ్యులజ్ చేయాలి

33 వ రోజుకు చేరిన సమ్మె

ఎడపల్లి, మే 26 (యుదార్థవాది): ఎడపల్లి మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయం ముందు విఓఏల చేస్తున్న నిరవధిక సమ్మె 33వ రోజుకు చేరుకున్న సమ్మె తీరు పట్ల సంబంధించిన వారు మాట్లాడుతూ మా న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని వారు కోరారు అలాగే విఓఏ లకు కనీస గౌరవ వేతనం 18 వేల రూపాయలు చెల్లించి,10 లక్షల సాధారణ భీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని వారు తెలిపారు. గ్రేడింగ్ విధానాన్ని రద్దుచేసి పని భారం తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి విఓఏల సంఘం అధ్యక్షుడు సుదర్శన్, ఉపాధ్యక్షురాలు శోభ,కార్యదర్శి మంజుల,కోశాధికారి సహిరా బాను, సహాయ కార్యదర్శి పోశెట్టి,విఓఏలు పాల్గొన్నారు.

మధుర రెస్టారెంట్ లో..

పాడై పోయిన కోడి గుడ్లతో వంటకాలు

రెస్టారెంట్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలి

మామూళ్ల మత్తులో ఫుడ్ సేఫ్టీ అధికారులు

ధర్మారం, మే 26 (యుదార్థవాది): పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో కల్తీ ఆహార అమ్మకాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి.ప్రజలలో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలతో,పలు హోటళ్లు,రెస్టారెంట్లలో వంటలు తయారు చేసి,ప్రజల ప్రాణాలతో కొందరు యజమానులు చెలగాటం ఆడుతు,సొమ్ము చేసుకుంటున్నారు. తాజాగా నిన్న సాయంత్రం మండల కేంద్రానికి కొంత మంది యువకులు స్థానికంగా ఉన్న మధుర రెస్టారెంట్ లో, రెండు ఎగ్ మంచురియాలను పర్సెల్ గా తీసుకెళ్లారు.ట్రెండ్స్ తో కలసి ఆ మంచురియా తింటున్న సమయంలో, ఉడక పెట్టిన కోడిగుడ్డితో తయారు చేసిన గుడ్డ పొరలు పూర్తిగా నల్లగా మారి కనిపించాయి.దీంతో నలుపు రంగులో ఉన్న గుడ్డను తీసుకువచ్చి, ఆ రెస్టారెంట్ యజమానితో వాగ్వివాదానికి దిగారు. తాము తినడం కోసం తీసుకొస్తే ఎగ్ మంచురియా లోని,గుడ్డు అన్ని నల్లగా మారి ఫంగస్ వచ్చాయని షేఖర్ అనే యువకుడు ఆరోపించారు.కోడి గుడ్డను నూనెలో ఫ్రై చేస్తే ఎరుపు రంగులోకి రావాల్సిన గుడ్డు,పూర్తిగా నలుపు రంగులోకి వచ్చాయని, ప్రీజ్ లో నిల్వ ఉంచి కుళ్ళిన ఆహార పదార్థాలతో వంటలు తయారు చేసి, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రజలకు ఆహార పదార్థాలను అందిస్తూ సొమ్ము చేసుకుంటున్న, అనేక హోటళ్లు,రెస్టారెంట్లు,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో,నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదన వాటిపై ఫుడ్ సేఫ్టీ అధికారులు దృష్టి సారించాలని కోరారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కల్తీ ఆహారం అమ్మి సొమ్ము చేసుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఇదే విషయం పై సదరు రెస్టారెంట్ యజమాని వివరణ అడుగగా తాము నాణ్యమైన ఆహారాన్నే తమ రెస్టారెంట్ లో అందిస్తున్నామని తెలిపారు.కోడి గుడ్డను ఎక్కువగా ఫ్రై చేయడం ద్వారానే నల్లగా మారాయని చెప్పుకొచ్చారు.

బీచ్ రోడ్డులో.. నీరు నిలువకుండా చర్యలు

జివిఎంసి కమిషనర్

విశాఖపట్నం, మే 26 (యుదార్థవాది) బీచ్ పరిసర ప్రాంతాలలో వర్షపు నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయి కాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన బీచ్ రోడ్డులోని కోస్టల్ బ్యాటరీ వద్ద ప్రధాన కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వర్షకాలం దృష్టిలో ఉంచుకొని ప్రధాన కాలువలను నెలకు రెండుసార్లు పూడికలను తొలగించాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. ప్రధాన కాలువలతో పాటు భూగర్భ డ్రైనేజ్ కూడా శుభ్రపరచాలన్నారు. వర్షకాలంలో ప్రధాన కాలువలు పొంగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. వర్షకాలంలో మిగిన ప్రాంతం నుండి వర్షపు నీటితో పాటు పూడికలు అధికంగా వస్తేరుగని, అందుకు పూడికలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ఆయన ఫారెస్ట్ ఆఫీసర్ అనంత శంకర్ తో కలసి వైయస్సార్ వ్యూ పాయింట్, సాగర్ నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు ఇసుపురు వైయస్సార్ వ్యూ పాయింటు, సాగర్ నగర్ తదితర ప్రాంతాలలో బీచ్ ను అభివృద్ధి చేయుటకు కావలసిన అనుమతులపై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వైయస్సార్ వ్యూ పాయింట్, సాగర్ నగర్ తదితర ప్రాంతాలలో ఫారెస్ట్ అధికారుల అనుమతితో బీచ్ ను అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని పట్టణ ప్రణాళిక అధికారి టి.నరేష్ కుమార్ ను పర్యవేక్షక ఇంజనీర్ అనూప్ రాజును ఆదేశించారు. బీచ్ లో పలుచోట్ల పెట్టిన డస్ట్ బిన్లు నిండిపోయాయని వాటిని వెంటనే తొలగించాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసి రావు, జోనల్ కమిషనర్ శివప్రసాద్, పర్యవేక్షక ఇంజనీర్లు సత్యనారాయణ రాజు, వేణుగోపాల్, ఏఎంఓహెచ్ డాక్టర్ ఎన్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల జేఏసీకి మద్దతు

రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ గ్రేటర్ అధ్యక్షులు డా. ఏ ఎస్ శ్రీనివాస్

హనుమకొండ, మే 26 (యుదార్థవాది) ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులే కాదు అనునిత్యం క్రమిస్తున్న కలం యోధులు జర్నలిస్టులు. అకలీ ఆర్థిక అసమానతలతో అల్లాడుతూ చట్టాన్ని రాజ్యాంగాన్ని సమస్యాత్మలో గౌరవిస్తూ ప్రజల పక్షాన వారి సమస్యల పట్ల ముందుండి పోరాడే వారే వర్కింగ్ జర్నలిస్టులు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన పోరాటంలో భాగంగా రింతేల కుంట క్రాస్ రోడ్డులోని దాకలి బలమ్మ విగ్రహానికి పూలా మాల వేసి రాయాలి నిర్వహించిన ఎల్బినగర్ జర్నలిస్ట్ జేఏసీ. జేఏసీకి మద్దతు ప్రకటించిన రాష్ట్రీయ లోక్ జనశక్తి గ్రేటర్ అధ్యక్షులు డాక్టర్ ఏ ఎస్ శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్బినగర్ వర్కింగ్ జర్నలిస్ట్ జేఏసీకి ఇళ్ల స్థలాలను వెంటనే కేటాయించాలని రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ తెలంగాణ సాధనలో ముఖ్య భూమిక పోషించిన మీడియా ప్రతినిధులు రోడ్లకెక్కి పరిష్కారికి తీసుకొచ్చారని వెంటనే ఎల్బినగర్ ఎమ్మెల్యే దొరవ తీసుకొని ఈ సమస్యను పరిష్కరించాలని లేని పక్షంలో వారి లక్ష్య సాధనలో లోక్ జనశక్తి పార్టీగా కలిసి నడుస్తామన్నారు. జర్నలిస్టుల సమస్య గొంతెమ్మ కోరిక కాదని ప్రభుత్వంతో చర్చించి స్థానిక ఎమ్మెల్యేగా వెంటనే వారి సమస్య పట్ల దొరవ తీసుకొని పరిష్కరించాలన్నారు. జర్నలిస్టుల ఆశయానికి బాసటగా నిలవాలని సూచించిన డాక్టర్ శ్రీనివాస్. రాష్ట్ర సాధనలో వారి త్యాగం గొప్పదని గుర్తించాలని కోరారు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ ఎమ్మెల్యేలు జర్నలిస్టుల ఆశయానికి మద్దతుగా ప్రభుత్వ సహకారంతో ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నారని గర్వ చేశారు. కలం బలం చాలా గొప్పదని కుర్చీలను మార్చే సత్తా వారికుందని గుర్తించు కోవాలని హితవు పలికిన లోక్ జనశక్తి శ్రీనివాస్. నియోజకవర్గం ఎమ్మెల్యేగా మీరు స్పందించాలని లేదంటే ఎల్బినగర్ జర్నలిస్ట్ జేఏసీ సమస్య తెలంగాణ ముఖ్యమంత్రి కెసికెర్ దృష్టికి తీసుకువెళతామని హెచ్చరించిన డాక్టర్ ఏఎస్ శ్రీనివాస్.

రైల్వే స్టేషన్ ను తనిఖీ చేసిన జీఎం

విశాఖపట్నం, మే 26 (యుదార్థవాది): విశాఖపట్నం సర్వతుట సందర్భంగా, ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ మనోజ్ శర్మ శు క్రవారం విశాఖ రైల్వే స్టేషన్‌లోని సౌకర్యాలు అభివృద్ధి ప్రాజెక్టులను సమగ్రంగా పరిశీలించారు. స్టేషన్‌లోని రైల్వే అధికారులతో మాట్లాడి పలు అంశాలపై అభిప్రాయాలు తీసుకున్నారు. అనంతరం స్టేషన్‌లోని శ్యామపురం వైపు జరుగుతున్న స్టేషన్ పునరాభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గతశక్తి అధికారులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు ప్రణాళికల అమలు పై చర్చించారు. అనంతరం సెల్ట్(ప్రొపెల్ట్ ఇన్‌స్క్రిప్షన్ కార్డ్, జిఎం మార్నింగ్ యార్డ్, కోచింగ్ యార్డ్, గోపాలపట్నం యార్డ్, సింహాచలం నార్త్ యార్డ్ వంటి కీలకమైన ప్రాంతాలను తనిఖీ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న కార్యక్రమాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు ఈ విభాగానికి సంబంధించిన అభివృద్ధి ప్రణాళికలను పరిశీలించారు అదనంగా, సిక్ లైన్, రోలింగ్ స్టాక్ ఓవర్‌హాలింగ్ డిపో, వ్యాగన్ ఓవర్‌హాలింగ్ పనితీరును పరిశీలించారు. అనంతరం వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లోని రైల్వే సైడింగ్‌లను మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యకలాపాలు వ్యాపార విస్తరణ ప్రణాళికల గురించి వైజాగ్ స్టీల్ ప్లాంట్, సీఎండి అతుల్ భట్‌తో చర్చలు జరిపారు. తనిఖీని కొనసాగిస్తూనే అదానీ గంగవరం ఓడరేవు నుంచి జీఎం మనోజ్ శర్మ అధికారులతో సమావేశమై పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. పోర్టులోని సైడింగ్‌లను కూడా ఆయన పరిశీలించారు. చివరగా దువ్వాడ రైల్వేస్టేషన్‌ను సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ తనిఖీలల్లో ఆయనతో పాటు డివిజనల్ రైల్వే మేనేజర్ అనుప్ సత్పతి డివిజన్‌లోని ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

ఉపాధి కూలీ సమస్యలను పరిష్కరించాలి

మెహ్వ, మే 26 (యుదార్థవాది): మెహ్వ మండలం పీరాయిలంక గ్రామంలో ఉపాధి కార్మికుల సమస్యలను తెలుసుకుంటున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శీలం నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు మద్దుల బసవయ్య ,యు వెంకటాద్రి తదనంతరం నిడుమోలు గ్రామ సచివాలయం కార్యదర్శి సత్యనారాయణ కి ఉపాధి హామీ కార్మికుల సమస్యలను తీర్చాలంటూ, ఫీల్డ్ అసిస్టెంట్లకు 26 వేల వేతనం ఇవ్వాలని వినతిపత్రాన్ని ఉపాధి హామీ మెట్లు చిన్న వెంకటేశ్వరరావు , బొల్లా చంద్రం ,బొల్లా రామకృష్ణ, మండల నాయకులు మద్దుల బసవయ్య ,ఉప్పులకు వెంకటాద్రి ,కొనకళ్ల రాంబాబు పాల్గొన్నారు. బట్ట పాముర్రు గ్రామ సచివాలయం గుమస్తా ఎం రాజేష్ కి వినతి పత్రాన్ని అందజేస్తున్న ఉపాధి కార్మికులు, మెట్లు యు చంటి, లలిత, భాగ్యలక్ష్మి, కే రూపాన్, గరవయ్య, పెదనగళ్లల్లు గ్రామ సచివాలయం కార్యదర్శి వి భాగ్యవతి వినతి పత్రాన్ని ఉపాధి కార్మికుల మెట్లు కలిసి అందించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శీలం నారాయణ పాల్గొన్నారు.

ఘనంగా టీయూడబ్ల్యూజే మహా సభలు

రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

వేములవాడ, మే 26 (యుదార్థవాది): రాజన్న సిరిసిల్ల జిల్లా టియుడబ్ల్యూజే ఐజేయు వ్యతిరేక మహాసభలు వేములవాడ పట్టణంలో టీయేశ్వర గార్డెన్లో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రతినిధులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు, వారికి రావాల్సిన హక్కులపై అందరం ఐక్యమత్యంతో సాధించుకోవాలని, టీయూడబ్ల్యూజే సంస్థ మనందరిది రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల పక్షాన నిలిచిన యూనియన్ ఏదైనా ఉంది అంటే అది టీయూడబ్ల్యూజే మాత్రమే అని అన్నారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఏకగ్రీవ ఎన్నికలలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా దండి సంతోష్ కుమార్,మున్సిపాల్ ప్రెస్ క్లబ్ నుండి జిల్లా ఉపాధ్యక్షులుగా రామదుగు వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులుగా అబ్రమేని దేవేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి ఎన్నికకు సహకరించిన జర్నలిస్టు మిత్రులందరికీ రాష్ట్ర, జిల్లా, మండల జర్నలిస్ట్ మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

చైన్ స్నాచర్లను వదిలిపెట్టం

రాచకొండ కమిషనర్

హనుమకొండ నగర్, మే 26 (యుదార్థవాది) చైన్ స్నాచర్ల మీద కఠిన చర్యలు తీసుకుంటామని రాచకొండ సీపీ హెచ్చరించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో మే 23 వ తేదిన జరిగిన బైక్ దొంగతనం కేసులో నిందితులను వెంటనే పట్టుకున్న హెడ్ కానిస్టేబుల్ తిరుపతయ్య జగన్ అదేవిధంగా యాదారం పోలీస్ స్టేషన్ పరిధిలో మే 24వ తేదీన జరిగిన చైన్ స్నాచింగ్ కేసులో తక్షణమే స్పందించి నిందితులను పట్టుకున్ కేసును పరిష్కరించిన కానిస్టేబుల్ పి.కృష్ణ హెడ్ గార్డ్ సంతోష్లను రాచకొండ కమిషనర్ డిఎస్ చౌహాన్ ఎల్ బి నగర్ లోని తన క్యాంపు కార్యాలయంలో అభినందించి రివార్డులు అందజేశారు. ఈ సందర్భంగా రాచకొండ సీపీ చౌహాన్ మాట్లాడుతూ శర వేగంగా అభివృద్ధి చెందుతున్న రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజలు రకరకాల ఆర్థిక నేరగాళ్లు దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. రహదారుల వెంట అమాయకులైన ఒంటరి మహిళలనే కాక మోసకారి వేషాలతో ఇళ్లల్లో వుండే మహిళలను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. అనుకోని సందర్భాలలో గృహిణుల ప్రాణాలకు ముప్పు వాటిల్లిన సందర్భాలు న్నాయన్నారు. చైన్ స్నాచర్లు వాహన దోరేం పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రమాదం సంభవించిన వెంటనే సీసీఎస్ లోని 100 నంబర్ తోపాటు స్థానిక పోలీస్ స్టేషన్ కు సంప్రదించాలని సూచించారు. కమిషనరేట్ పరిధిలో బైక్ దొంగతనాలు చైన్ స్నాచింగ్ కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీటీసీ

నిజామాబాద్ (యదార్థవాది): ఇందల్వాయి మండలం తిర్మన్పల్లి గ్రామ పంచాయతీలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీటీసీ దిండల దాస్.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రభుత్వం పేదల ప్రభుత్వ మని పేద ప్రజల ప్రత్యేకంగా గుర్తుంచుకొని తన వంతు సహకారంగా ప్రతి ఒక్కరి కంటి చూపులు మంచిగా ఉండాలని ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా కంటి వెలుగును శిబిరాన్ని నిర్వహిస్తున్నారని, సీఎం కేసీఆర్ మాత్రమే తెలంగాణ అభివృద్ధి తో పాటు ఆరోగ్య సమస్యలను కూడా దృష్టిలో పెట్టుకొని ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టారని భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన దగ్గర ఆసులపుతున్నాయని అన్నారు. 18 సంవత్సరాలు నుండి 55 సంవత్సరాల వరకు ఈ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం తలపెట్టిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మరి సింపన్ రైతుబంధు లాంటి కార్యక్రమాలు ఏ ప్రభుత్వం చేయలేదని ఆయన గుర్తు చేశారు. మన ప్రభుత్వం మన్నాక ప్రతి పిడవానికో గుర్తింపు వచ్చిందని అన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్పల్లి ప్రభాకర్, బిరేశ్ రెడ్డి, ఇమ్మడి సాయిలు, క్రాంతి కుమార్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ మానస పుత్రిక కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం

నియోజకవర్గ వ్యాప్తంగా రూ.100 కోట్ల ఆడపిడ్డలకు అందజేత

హన్మకొండ ప్రతినిధి (యదార్థవాది): ఆళ్ళపల్లిపేట మండల పరిధిలోని 45 మంది లబ్ధిదారులకు శుక్రవారం కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు మండలంలో 1594 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 14 కోట్ల 58 లక్ష 75 వేల 432 రూపాయలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేనమామకట్టులాగ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను రాష్ట్ర ప్రభుత్వం అందజేసిందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పని చేస్తుందని, పేద మధ్య తరగతి కుటుంబాలకు పెళ్లి ఖర్చులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఒక లక్ష నూట పదహారు రూపాయలు ఆడబిడ్డలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, పేదింటి ఆడబిడ్డల పెండ్లికు భారం కావద్దని గ్గత ప్రభుత్వాలు ఆడ పిల్లల పెళ్లిళ్ల కోసం ఆలోచించ లేదని ఆడ పిల్లల పెళ్లిళ్లు చేయాలంటే తల్లిదండ్రులకు తలకు మించిన భారంగా ఉండేదని అన్నారు. ఎస్సి, ఎస్టి, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలకు ప్రభుత్వం ఆండగా ఉంటుందని ,ఆసరా పింఛన్ , రైతుల కోసం రైతు బంధు, రైతు భీమా, 24 గంటలు ఉచిత కరెంట్ , పేదల కోసం షాదీ ముబారక్ , కళ్యాణ లక్ష్మి వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని మహిళల రక్షణ కోసం షీ టీం లను ఏర్పాటు చేసి గట్టిని స్ట్రీల కోసం, వృద్ధుల పసిబిడ్డల కోసం కేసీఆర్ కిట్టు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు కావాలసిన సదుపాయాలపై ప్రతీక్షణ దృష్టి పారించి సమస్యలకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతోందని రాబోయే రోజుల్లో ఇంకా మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని సతీష్ అన్నారు. జడ్పిటిసి భాస్కర్ మంగ, ఎంపీటీసీ మాలోత్ శోభ, ఎమ్మార్వో ,ఎంపీడీవో, మండల టి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అందత్వ నివారణ మన లక్ష్యం

గజ్వేల్ (యదార్థవాది): కంటి వెలుగు కార్యక్రమం దారిత్రాత్మకమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైర్మన్ రాజమౌళి అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 18వ వార్డ్ లో శుక్రవారం స్థానిక జడిఆర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ వైర్మన్ ఎన్నిరాజమౌళి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మానస పుత్రిక కంటి వెలుగు శిబిరాలు నిలివిపోకుండ చేశంలో ఎళ్కగా లేనివిధంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకువచ్చి అందత్వ నివారణ కోసం నిరుపేదల కళ్ళల్లో వెలుగులు నింపడానికి కంటి వెలుగు కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని అన్నారు. సీఎం కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణా రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి దెందుతుందని మంచు చేసవలో చెరువులు నిండుకుండల కళకళలాడుతు కాలేశ్వరం ప్రాజెక్టుతో నీటి గోస తీర్చిన మనత సీఎం కెసిఆర్ కే దక్కిందని రాబోయే రోజుల్లో బి ఆర్ ఎస్ పార్టీ భారత దేశంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి ప్రజలకు సువిధాపాలన అందించడం ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యువజన అధ్యక్షులు ఎన్నిసంతోష్ గుప్తా,18వ వార్డ్ టీఆర్ఎస్ అధ్యక్షులు గొంగళ్ళ శ్రీను, శ్రీధర్, ఆనందేందర్, కొమురెల్లి ప్రవీణ్, రాజారాం, మెడికల్ ఆఫీసర్, మెప్మా సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై డాక్యుమెంటరీ

సిద్దిపేట (యదార్థవాది): సిద్దిపేట శాసనసభ్యులు మంత్రి హరీష్ రావు చేసిన అభివృద్ధిపై తెలంగాణ డాక్యుమెంటరీ.. సిద్దిపేట నియోజకవర్గం పలు గ్రామాలలో చిత్రీకరిస్తున్న సందర్భముగా సిద్దిపేట మండలం ఇందుకూరు, సిద్దిపేట అర్బన్ పరిధి ఎన్నారంలో గ్రామాలలో తెలంగాణ డాక్యుమెంటరీ తీయడము ఎంతో గర్వంగా ఉందని ఎల్లంపల్లి గ్రామ సర్పంచ్ బొల్లం రవిందర్ గౌడ్ అన్నారు. గ్రామంలోని మహిళలు బతుకమ్మ పండగ వేడుకలను చిత్రీకరించడం ఎంతో గర్వంగా ఉందని మహిళలు తెలిపారు.. ఈ కార్యక్రమాన్ని సిద్దిపేట పలు ప్రాంతాల్లో తీయడం తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుగా ఉందని తెలియజేయడానికే సర్పంచ్ బొల్లం రవి వైస్ వైర్మన్ అల్లం ఎల్లం ఎంపిటిసి తదితరులు తెలిపారు.

రాష్ట్రపతిని అవమానించడం బిజెపికి తగదు

ఇల్లందు రూరల్ మే 26 (యదార్థవాది) ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అనేం పాపారావు మాట్లాడుతూ మే 28న పార్లమెంట్ భవనాన్ని ప్రారంభోత్సవం చేయుచున్న సందర్భంగా గిరిజన మహిళ అయిన రాష్ట్ర ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ను ఆహ్వానించకపోవడం హేయమైన చర్య అని అన్నారు. స్త్రీ చివక్ర చూపుతున్నారని,పోలో కాల్ పాలించట్లేదన్నారు. మొట్టమొదటి ఆదివాసి మహిళను రాష్ట్రపతిగా ప్రకటించిన సమయంలో తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం మరియు కొన్ని రాజకీయ పార్టీలు సంహాలు మోదీ కి పాలాభిషేకం చేస్తూ హర్షించాయి అదివాసీలకు అభివృద్ధిలో అధిక ప్రాధాన్యత ఇస్తుంది బిజెపి సార్టం అని బిజెపితో పాటు కొన్ని సంహాలు కూడా అన్నాయి. మళ్ళీ ఈనాడు అదే బిజెపి ప్రభుత్వం రాష్ట్రపతిని మహిళ అనే నేపంతో అవమానిస్తున్నదటికీ రాష్ట్రపతి ఎన్నికల సమయంలో బిజెపికి మద్దతు ఇచ్చిన టిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు బిజెపి వారి చర్యలను ఖండించి బిజెపి ప్రభుత్వం పార్లమెంట్ ప్రారంభోత్సవాన్ని బహిష్కరించాలి, టిఆర్ఎస్ పార్టీ ప్రారంభోత్సవాన్ని బంధిస్తు రాష్ట్రపతి ప్రారంభం చేయించాలని డిమాండ్ చేశారు. బిజెపి టిఆర్ఎస్ ప్రజలను మోసం చేస్తూ బయటకు తిట్టుకుంటూ లోపట్లో హాయ్ బాయ్ అంటూ ప్రజలను మభ్య పెడుతున్నారని అన్నారు. ఒక గిరిజన రాష్ట్రపతికి ఇంతటి అవమానం సమత్త కారంటూ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దానియల్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పోపం వెంకటేశ్వర్లు, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సురర్ల కోరి, మహబూబ్ ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రెటరీ, ఎస్ కె మసూద్ టౌన్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్, టౌన్ ఎస్సీ సెల్ లింగంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భాగవతం సాక్షాత్తు భగవత్ స్వరూపం

కర్నూలు మే 26(యదార్థవాది) భక్తి పరిపక్వత చెందాలంటే ప్రతి మనిషి భాగవతం చదవాలని, భాగవతం సాక్షాత్కరించిన భగవత్స్వరూపమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గోస్పాడు మండలం, నెహ్రూనగర్లోని శ్రీ రామాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ప్రతిరోజు భజనలు, డాక్టర్ దోనేపూడి నరేశే బాబాచే శ్రీమద్భాగవతపురాణమహోత్సవాలను, భగవద్గీతలపై ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. కార్యక్రమాల ముగింపు సందర్భంగా గ్రామంలోని ముత్తెరువులలో వేదమంత్రాలు జపించి వెంకటేశ్వర తరవే గోపాల కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భాగవతం లోని భక్తితత్వాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిమ్మగూర శివరామిరెడ్డి, శ్రీ రామాలయ దర్శకర్త దిగువేటి కృష్ణారెడ్డి, శివాలయం దర్శకర్త తాడి వెంకట సుబ్బారెడ్డి, భజన మండలి అధ్యక్షులు నల్లల జనార్దన రెడ్డి, వేంకటేశ్వర రెడ్డి, తాడి పక్కీ రాంరెడ్డి, రాచురు కొండారెడ్డి, గోపిరెడ్డి నాగిరెడ్డి, పెసల కొండారెడ్డి, బి.శ్రీనివాసులు రెడ్డి మరుగా లక్ష్మీదేవి దిగువపేటి వెంకటలక్ష్మి, సరోజ, టి.కొండమ్మ, దుర్గమ్మతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఈదురు గాలులతో ఎగిరిపోయిన ఇళ్ళు

బాధితులకు పరామర్శ, ఆర్థిక సహాయం

కోయిలకొండ మార్చి 26 (యదార్థవాది) కోయిలకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో గురువారం సాయంత్రం విపరీత మైన ఈదురుగాలులతో కూడిన వర్షం వలన ఎగిరి పోయిన ఇళ్ల బాధిత కుటుంబాన్ని శుక్రవారం రాజానగరం నియోజవర్గం జనసేన పార్టీ నాయకురాలు బత్తుల వెంకట లక్ష్మి పరామర్శించారు.మనుకుర్తి అప్పలరాజు బాధితుడు షెడ్ వేసుకుని చిన్నపాటి టిల్లర కొట్టు పెట్టుకుని జీవనోపాధి పొందుతున్నారు అతని కొట్టు, కొట్టు పైకప్పు, సామాన్లు ఈదురు గాలులకు ఎగిరి పోయినవి .శ్రీరంగ పట్నం జనసైనికుల ద్వారా విషయం తెలుసు కున్న రాజానగరం నియోజకవర్గం జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ పార్టీ తరపున కుటుంబాన్ని ఆదుకోవాలని భాధిం జనసేన నాయకురాలు బత్తుల వెంకటలక్ష్మి బాధిత కుటుంబాను పరామర్శించి నిత్యా యుదు అయిన మరుకుర్తి అప్పలరాజు కి 25 కేజీల బియ్యం, బదువేల రూపాయలు తక్షణ సాయంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు శీలంశెట్టి వీర్రాజు మద్దాల గంగాధర్ చేనన దుర్గా ప్రసాద్ దుడ్డి అప్పలరాజు యర్రంశెట్టి సోలరాపు బత్తుల గోపాలకృష్ణ కోలా శ్రీను బొట్టిపల్లి సత్తిబాబు కొత్తపల్లి అప్పలరాజు గొడేటి అప్పలరాజు జమ్ముల స్వామి మరు ఇతర నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

హన్మకొండ మే 26 (యదార్థవాది) హన్మకొండ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ కృషితో రామ్ రెడ్డి నగర్ డ్రైనేజీ సమస్య తీరనుంది. రాంరెడ్డి నగర్ లో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉండటంతో కార్పొరేటర్ చేతన హరీష్ పట్టు పట్టి డ్రైనేజీ సమస్యను తీర్చేందుకు చాలా కృషి చేశారు. శుక్రవారం సుమారు రూ.44 లక్షల రూపాయలతో ట్రంక్ లైన్ పనులను ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి తో కార్పొరేటర్ అక్కిరేణి చేతన హరీష్, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రైనేజీ సమస్య తీర్చేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని, అందులో భాగంగా శుక్రవారం ట్రంక్‌లైను పనులను ప్రారంభించా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ జీఎం సంతోష్ కుమార్ డీఎంఎం రజనీకాంత్ మేనేజర్ రవీందర్ బిజెపి ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, సీనియర్ నాయకులు పెంటబల్లి వెంకన్న, వెంకటేశ్వర్లు ,లక్ష్మణ్ చువ్వల అశోక్ రామ్ రెడ్డి నగర్ కాలనీ అధ్యక్షుడు సత్యనారాయణ జనరల్ సెక్రెటరీ బి నాగరాజు కమిటీ సభ్యులు గట్టం సాయి కిరణ్ సత్యనారాయణ,సుట్ల కృష్ణ , శాంతి కుమార్, శ్రీనివాస్,ఎంఏ హుస్సేన్,కుమార్ స్వామి, గొట్టిక సిరిరాజు, స్థానికులు తదిత రులు పాల్గొన్నారు.

మంచి వైపు మనిషి అడుగు వేయాలి

అడిషనల్ డీసీపీ మహేందర్ అన్నారు

సిద్దిపేట (యదార్థవాది): సమాజంలో స్త్రీ, పురుష, కుల, మత భేదాలు అతీతంగా అందరూ సమానమేనని గుర్తించాలని సిద్దిపేట అడిషనల్ డి సి పి మహేందర్ అన్నారు.. శుక్రవారం షాప్ స్వార్థ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎస్సై లకు, సివి లకు జెండర్ సెన్సిటైజేషన్ పై ఒక రోజు వర్క్ షాప్ కు హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల రక్షణకు రూపొందించిన అన్ని చట్టాలను గౌరవించడంతోపాటు ఇతరులు కూడా గౌరవించేలా శక్తివంచన లేకుండా కృషి చేయాలని తెలిపారు.ప్రతి పౌరుడు బాధ్యతయుతంగా మెలగడానికి మనిషికి ఉండవలసిన లక్షణాలు మానవత్వం నిజాయితీ నిష్పక్షపాతం క్రమశిక్షణగా ఉంటూ అనుకున్న లక్ష్యాలు సాధించాలని, మంచి పనులు చేయడానికి మాత్రమే ముందుండడం ఇతరుల పట్ల గౌరవంగా ఉండడం సమ్మతాలను పెంపొందించు కోవడంలో బాధ్యతాయుతమైన భావాలను కలిగి ఉండడం సమాజ కోసం పాటుపడే ఒక వ్యక్తి వ్యక్తిలా ఉండడం అంశాల గురించి వివరించారు. మహిళలకు సంబంధించిన కేసులలో స్నేహిత, సఖి, భరోసా సెంటర్ యొక్క సేవలు మహిళలకు తెలిపారు, మహిళలు గృహహింసకు గురైతే, బయట వేధింపులకు గురైతే వెంటనే స్నేహిత కు సమాచారం అందించేటట్టు చేసి కౌన్సెలింగ్ ద్వారా కాపురాలు నిలబెట్టవచ్చని అన్నారు.. స్నేహిత హెల్ప్ లైన్ నెంబర్ 9494639498 అధికారులందరూ అందుబాటులో ఉంచుకోవాలని మహిళలకు ఏదైనా సమస్యలు ఉంటే ఈ హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ ఫోన్ చేసి వారి సహాయం పొందవచ్చని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుండని, మహిళలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్వార్థ స్వచ్ఛంద సంస్థ సీతమ్ శివకుమారి మాట్లాడుతూ ఆడ మగ వివక్ష లేకుండా పిల్లలను పెంచాలని, నేటి తరం స్త్రీలు అన్నిరంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో రూరల్ సీఐ జానకిరామ్ రెడ్డి, దుబ్బాక సీఐ కృష్ణ, గజ్వేల్ ట్రాఫిక్ సీఐ తిరుపతి, సిసిఎస్ సీఐ సంజయ్, ఎస్సై ఇన్స్పెక్టర్ తిరుపతి, హుస్నాబాద్ సీఐ కిరణ్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ గురుస్వామి, ఎస్సైలు పాల్గొన్నారు.

కాలనీల అభివృద్ధికి పెద్దపీట :జిఎంఆర్

అమీన్ పూర్, మే 26 (యదార్థవాది)మున్సిపాలిటీల పరిధిలోని కాల నీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నాయని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు గ్రీన్ మెడోస్ కాలనీలో జిఎంఆర్ ఎంటర్టైజెస్ సౌజన్యంతో కోటి 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని కాలనీల అభివృద్ధికి ప్రతి ఏటా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నా మని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మున్సిపాలిటీకి మంజూరు 25 కోట్ల రూపాయలతో ప్రతి కాలనీలో సిసి సీసీ రోడ్లు,అంతర్గత మురుగునీటి కాలువలు నిర్మాణాలు చేపట్టడం జరి గిందని తెలిపారు. దీంతో పాటు కాలనీల మధ్య అంతర్గత రహదా రుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, కౌన్సిలర్ కవిత శ్రీనివాస్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,సీని యర్ నాయకులు, కార్యకర్తలు,కాలనీవాసులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ కార్యవర్గ సమావేశం

ఆర్మూర్, మే 26 (యదార్థవాది) భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ శాఖ అధ్యక్షులు జెస్సు అనిల్ కుమార్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ కార్యవర్గ సమావేశం గౌరవ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ ధర్మపురి అరవింద్ గృహము పెర్కిట్ నందు నిర్వహించడమైనది. ఈ యొక్క బిజెపి ఆర్మూర్ పట్టణ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి, బిజెపి జిల్లా అభివృద్ధి సమన్వయ కమిటీ సభ్యులు అడ్వొకేట్ శ్రీనివాస్ విచ్చేయడమైనది. గౌరవ అతిథులుగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆర్మూర్ మున్సిపల్ బిజెపి ఫ్లోర్ లీడర్ జీపీ నరసింహారెడ్డి, ఆర్మూర్ అసెంబ్లీ నాయకులు, ఆర్మూర్ మున్సిపల్ మాజీ వైస్చైర్మన్ కంచెట్టి గంగాధర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు యామాన్ద్ భాస్కర్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు పోల్సాల నేలు, బిజెపి ఆర్మూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజు, గోవింద్ పేట్ సొసైటీ వైస్ చైర్మన్ తూర్పు రాజు, బీజేపీపంచ జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల బాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవ అతిథులు వైస్ చైర్మన్ మాట్లాడుతూ తర్వాత ముఖ్య అతిథిగా విస్తీర్ణనటువంటి బిజెపి జిల్లా అభివృద్ధి సమన్వయ కమిటీ సభ్యులు అడ్వొకేట్ శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ భవిష్యత్తులో తెలంగాణలో తెలంగాణ గెలవేయడం ఖాయమని. ఆ దిశగా రాబోయే కాలంలో ఈ యొక్క ఆరు నెలలు చాలా ప్రాముఖ్యత కలిగిన నెలలు అని. రేపే ఎన్నికలు అనే విధంగా ప్రతి కార్యకర్త తన

భుజస్కంధాలపై పార్టీని మోస్తూ పార్టీ విజయానికి కృషి చేయాలని. "ఇప్పుడు కాకుంటే మరెప్పుడూ..." అనే విధంగా మనమందరం దృఢ నిశ్చయంతో, అకుంఠిత దీక్షతో గెలిపే ధ్యేయంగా, తెలంగా ఎగిరవేయడమే లక్ష్యంగా పూర్తి ప్రయత్నం చేయాలని. ఈ ఆరు నెలలు ఒకవేళ పార్టీ కార్యకర్తలు ఏదో కారణంతో పార్టీకి సమయం ఇవ్వకుంటే రాబోయే కాలంలో మళ్ళీ ఉద్యమాలే తప్ప అధికారం చేజిక్కించుకోలేమని. కావున నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో "పాతా-కొత్త" అనే తారతమ్యాన్ని పక్కకు పెట్టి, కలుపుగోలుపుగా కలిసి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని. టికెట్ ఎవరికి వచ్చినా కూడా పార్టీ జెండా కోసమే పని చేయాలని. అప్పుడే బీఆర్ఎస్ కు బీఆర్ఎస్ పెట్టడం ఖాయమని. లేనట్లయితే మళ్లీ ఈ యొక్క బీఆర్ఎస్ కార్యకర్తల, రాక్షస ఆకృత్యాలకు, ఆగడాలకు బిజెపి కార్యకర్తలే కాదు యావత్ తెలంగాణ ప్రజలు సైతం ఇబ్బందులు పడవలసి వస్తుందని. కావున ప్రతి కార్యకర్త బూతు స్థాయి నుండి బిజెపి జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి నాయకులు ఇచ్చేటటువంటి కార్యక్రమాలను విజయవంతం చేయడమే కాకుండా సంస్థాగతంగా ఆర్మూర్ పట్టణంలో ఉన్నటువంటి సమస్యలను సైతం ప్రజలకు వివరించాలని. ఈ నెల 30వ తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు జరిగే "మహాజన్ సంపర్క్ అభియాన్" యాత్రలలో భాగంగా 9 సంవత్సరాల నరేంద్ర మోదీ గారి విజయాలను ప్రతి "గడప గడపకు గుండె గుండెకు" చేర్చవలసినటువంటి బాధ్యత బూతు స్థాయి కార్యకర్తలదేనని కాబట్టి ప్రతి నాయకుడికి బూత్ స్థాయి కార్యకర్తలు సూసకరంగానూ అమరం ఉండని, అప్పుడే ఈ రాష్ట్రంలో, ఆర్మూర్ అసెంబ్లీలో అవిభజిత ఆర్మూర్ మున్సిపాలిటీలో తప్పక బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ఈ సందర్భంగా తెలియజేయడమైనది.ఈ సమావేశంలో బిజెపి మరియు వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, శక్తి కేంద్ర ఇంచార్జులు, బూత్ అధ్యక్షు, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో అభివృద్ధి పనులకు సహకారం అందించాలని బోధన్ ఎమ్మెల్యే షకీల్ ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు

ఎడపల్లి, మే 26 (యదార్థవాది) ఎడపల్లి మండలము ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షుడు, కుర్రాపల్లి ఎంపీటీసీ వెంకయ్య గారి రామ్ రెడ్డి, స్థానిక సర్పంచ్ భర్త, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు దుబ్బాక రవీందర్ గౌడ్ శుక్రవారం బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో నిరుపేదలకు ఇండ్ల స్థలాలు, అందించాలని, గ్రామంలో నిర్మించిన దళిత బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు పంపిణీ చేసే విషయంలో చర్యలు చేపట్టాలని, స్వంత స్థలాలు ఉన్న వారికి ఇండ్ల నిర్మాణాలకుగాను రుణాలు మంజూరు చేయించాలని, అలే విధంగా గ్రామంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరీ చేయించాలని కోరారు. వీటిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు రాం రెడ్డి, రవీందర్ గౌడ్ లు తెలిపారు.

నాగారంలో మేరా స్వచ్ఛ్ షెహర్

మేరా లైఫ్ మేరా స్వచ్ఛ షహర్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి

కీసర, మే 26 (యదార్థవాది) మేరా లైఫ్ మేరా స్వచ్ఛ షహర్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాగారం మున్సిపల్ కౌన్సిల్ న్యూ హనుమాన్ నగర్లో ఏర్పాటు చేసిన పర్యావరణ అనుకూల జీవనశైలి అవగాహన కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ కొంటళ్ల చంద్రారెడ్డి పాల్గొన్నారు. అనంతరం కొంటళ్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ ఇంటింటికీ తడి, పొడి చెత్తను సేకరించే వర్గలతో ముఖ్యమైన ప్లాస్టిక్ వ్యర్థాలను ఇంటి వద్దే వేరు చేస్తే ప్లాస్టిక్ రీసైక్లింగ్కు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, సమాజంలో ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్నను విచ్చలవిడిగా వినియోగిస్తారని అన్నారు. వాటిని నియంత్రించడం ప్రభుత్వాలకే సాధ్యం కాదని, మనం కూడా సమాజంలో భాగమేనని, ప్లాస్టిక్ అవశ్యకతను గుర్తించి నియంత్రించినప్పుడే మనం కూడా ఒక సమాజమని గుర్తించాలని కొంటళ్ల చంద్రారెడ్డి అన్నారు. మన ముందు తరాలకు అందమైన వాతావరణాన్ని అందించగలం. ఆర్ఆర్ఆర్ అంటే 'రిడ్యూస్, రీయూజ్, రీసైకిల్. ఆర్ఆర్ఆర్ను ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

వివోపల సమస్యలు పరిష్కరించాలి

న్యాప్సాల్ చైర్మన్ కు వినతి పత్రం సిరిసిల్ల జిల్లా అధ్యక్షురాలు కురాకుల దేవలక్ష్మి

గంభీరావుపేట, మే 26 (యదార్థవాది): రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని వివోఏలు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల వివోఏలు టెస్సాల్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు కు వినతిపత్రం అందజేశారు.వివోఏలారాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షురాలు కూరాకుల దేవలక్ష్మి అధ్యర్యంలో, మండలంలోని వివోఏలు అందరూ కలిసి సహకార సంఘ కార్యాలయంలో రవీందర్ రావును కలిసి తమ సమస్యలను విన్నవించారు.దేవలక్ష్మి మాట్లాడుతూ, తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థపరిధిలో పనిచేయుచున్న వివోఏలకు మహిళా సంఘాలను ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేస్తూ ప్రభుత్వ పథకాలనుప్రజలకుక్షేత్రస్థాయిలోతెలియజేస్తూవైతన్య పరుస్తున్నామన్నారు. గత20సంవత్సరాలుగావివోఏలుగాపనిచేస్తున్నామని, తమను ప్రభుత్వం గుర్తించడం లేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ అర్థ్యర్యంలో మహిళ్లు గుర్తించి ఐదు వేల రూపాయల గౌరవ వేతనం అమలు చేశారని, ఇలాంటి ప్రభుత్వంతో పనిచేయడం మాకు గర్వంగా ఉందని, ఐకెపి వివో ఏ లను సెర్పు ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం రూపాయలు 18 వేలు ఇవ్వాలని, హెల్ త్ ఆర్ ఏ, లేదా సిఐఓ, హెల్త్ఆర్ఏ కల్పించాలని సెర్పు నుండి ఐడి కార్డులు ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. మంత్రి కేటీఆర్ ద్వారా తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కొండూరి రవీందర్ రావు తెలిపారు.

ఉపాధి హామీ కూలీల శ్రమను దోపిడీ చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి వాక్య

మోర్తాడ్, మే 26 (యదార్థవాది) మండలం తిమ్మనూర్ గ్రామంలో నిర్వహించిన హాల్ సే హాల్ జోడో కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి పాల్గొని ఉపాధి హామీ కూలీలతో కలిసినప్పుడు ఉపాధి హామీ కూలీలు వారి బాధను మానాల మోహన్ రెడ్డితో చెప్పుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ అధైర్య పడవద్దని రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలీకి పూర్తి వైభవం తెస్తామని, గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉపాధి హామీ కూలికి 150 రూపాయల వేతనం వస్తే ఇప్పుడు వంద రూపాయలు కూడా రావడం గగనమవుతుందని, ఉపాధి హామీ కూలీలకు కనీసం మౌలిక సదుపాయాలను ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం లేదని, టెంట్ సౌకర్యాలు గాని, తాగునీరు, రచాలా సౌకర్యాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆయన అన్నారు. మరో ప్రక్క జిల్లా ఎమ్మెల్యేలు మంత్రి ఉపాధి హామీ కూలీల బాధపడుతుంటే వారికో సంబంధం లేనట్టు వ్యవహరిస్తున్నారని, ముమ్మాటికి ఉపాధి హామీ కూలీలకు క్రమకు తగ్గ ఫలితం ఇవ్వడంలో జిల్లా ఎమ్మెల్యేలు మంత్రి విఫలమయ్యారని, ఉపాధి హామీ కూలీలకు జరుగుతున్న నష్టానికి కారణం ఎమ్మెల్యేలు, మంత్రి అని ప్రశ్నించి రెడ్డిని మానాల మోహన్ రెడ్డి దుయ్యబట్టారు. ఉపాధి హామీ కూలీలు అధైర్య

పడవద్దని రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలికి పూర్తి వైభవం తెచ్చి వారిని ఆదుకుంటామని, భూమిలేని జాబ్ కార్డు ఉన్న ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని, వైద్యం కొరకు ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ అందిస్తామని, ఉపాధి హామీ కూలి వేతనం 200 తగ్గకుండా చూస్తామని ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రొక్క మురళి, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరసయ్య, దేవేందర్, అజయ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సుదీర్, రవి,అనిల్, అశోక్,మహిపాల్,విజయ్,సుమన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ మార్చ్ కు తరలిరండి

ఏలూరి నాగేశ్వరరావు

మధిర, మే 24 (యదార్థవాది): ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈనెల 27న జరగబోయే నిరుద్యోగ మార్చ్ కు పెద్ద ఎత్తున తరలిరావాలని బీజేపీ మధిర నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు,పార్టీ కార్యకర్తలకు,యువతకు పిలుపునిచ్చారు.30 లక్షల మంది నిరుద్యోగుల భవిష్యత్తుకు సంబంధించి టీఎస్పీఎస్పీ పేపర్ లీకేజ్పైసీఎస్సందించేవరకుతమపోరాటం కొనసాగుతుందన్నారు. సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలన్నారు. నిరుద్యోగులకు న్యాయంజరిగేదాకాతమపోరాటంకొనసాగిస్తుతుందనిస్పష్టం చేశారు. గురువారం బిజెపి కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగాఏలూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ,బిశ్వాల్ కమిటీ నివేదిక ప్రకారం రాష్ట్రంలో 1.91 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి, వాటిని భర్తీ చేస్తామని గతంలో చెప్పిన సీఎం కేసీఆర్ ఆ తరువాత మాట మార్చి అసెంబ్లీ వేదికగా 80 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పారు.కానీ నేటికీ ఒక్క ఉద్యోగం భర్తీ చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు.21 నోటిఫికేషన్లు విడుదల చేసినా ఏ ఒక్కటీ సక్రమంగా నిర్వహించలేదన్నారు. ఈ సమావేశంలో బిజెపి అనుబంధసంఘంయశిశమోర్చా రాష్ట్ర కార్యదర్శి, పెరుమాళ్ళపల్లి విజయరాజు, బీజేపీ జిల్లా కార్యదర్శి, చిలువేరు సాంబశివరావు,బీజెపి పట్టణ మండల అధ్యక్షులు పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు,మర్కుట్ల సర్వర్లకర్ తదితరులు పాల్గొన్నారు.

మహానాడుకి తరలిరండి..

తెలుగు దేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

విశాఖపట్నం, మే 26 (యదార్థవాది) మహానాడుకి తరలిరండని తెలుగు దేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విశేషులల సమావేశంలో పల్లా మాట్లాడుతూ ఈ నెల 27 28న మహానాడు రాజమండ్రిలో జరప బోతున్నాం మహానాడుకు టీడీపీ శ్రేణులు భారీగా తరలి రావాలని పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా నభూతొన భవిష్యత్తుగా జరుపుకునే విధంగా వేడుక జరుపుకుంటున్నా మని అన్నారు తెలుగు వారి గొప్ప దనం గుర్తింపు తెచ్చిన అన్న ఎన్టీఆర్ అని అన్నారు ఎంతో మందికి రాజకీయ భిక్ష పెట్టింది ఎన్టీఆర్ అని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన నడుస్తోంది.ఒక్క నియంత పరిపాలన కొనసాగు తుందని అన్నారు. ప్రజలు స్వేచ్ఛను మార్పును కోరుకుంటున్నారని అన్నారు. రాబోయే ది స్వేచ్ఛ ప్రభుత్వం తెలుగుదేశం పార్టీయేనని అన్నారు నాడు ఎన్టీఆర్ ప్రజల కోసం కొత్త రాజకీయాన్ని తెచ్చారు. నేడు జగన్ తండ్రి అధికారం అడ్డు పెట్టికొని ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి ప్రజలను దగా చేస్తున్నారని అన్నారు. బాగా అనుభవం ఉన్న పార్టీ,సీనియర్ నేతలు యువత ఉన్న పార్టీ తెలుగు దేశం పార్టీని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఎవరికి సాత్తు కాదు తెలుగు వారి ఆత్మగౌరవ మనినన్నారు. రాజమండ్రి మహానాడుప్రతిఒక్కరు పాల్గొనా లని చెప్పారు. వైసీపీప్రభుత్వంరియమ నిబంధనలు లేకుండా రాక్షసత్వంగా వ్యవహరి స్తుందనన్నారు. వ్యవస్థలు అంటే లెక్కే లేదు. ఈ వ్యవస్థలపై భక్తిని భయాన్ని పోగొట్టిన ఘనత వైసిసికె దక్కుతుందని అన్నారు. పోలీసలున్నెం " పిచాళ్ళకి తొట్టులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

యశోద ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

సద్వినియోగం చేసుకోవాలి: డా.చింతోజు శంకర్

ముస్తాబాద్, మే 26 (యదార్థవాది): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని పీఏచ్సీ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్రముఖ వైద్యులు చింతోజు శంకర్ మాట్లాడుతూ ఈ నెల28న పీఏచ్సీ ఆస్పత్రిలో హైదరాబాద్ యశోద ఆస్పిటల్ సౌజన్యంతో ఉచితవైద్యశిబిరంనిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా గుండె, ఎముకల, మెదడు,నరాలకు సంబంధించిన వ్యాధులకు ఉచితంగా స్కానింగ్, వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కావున మండల ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు. అలాగే నూతన వెంటిలేటర్ సౌకర్యాన్ని హాస్పిటల్ లోనే ఏర్పాటు చేసి తక్కువ ఖర్చుతో వైద్య పరీక్షలు చేస్తున్నామని డాక్టర్ శంకర్ అన్నారు.

సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

అచ్చంపేట్ మెట్, మే 26 (యదార్థవాది): పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 7వార్డు స్వర్ణహాకాలనీలో శుక్రవారం వార్డు కౌన్సిలర్ దండెం కృష్ణారెడ్డి ఆర్థర్యంలో రూ.25 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను వైర్పర్సన్ చెవుల సన్నని చిరంజీవి ముఖ్య అతిధిగా హాజరై వైస్ చైర్ పర్సన్ దావ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, కమిషనర్ సత్యనారాయణ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు పనుల రాజేందర్, పండుగల జయశ్రీ రాజు,కో అప్షన్ సభ్యులు,మున్సిపల్ డి.ఈ అశోకేకుమార్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ నిధులతో అభివృద్ధి పనులు

పెద్దపల్లి, మే 26 (యదార్థవాది) నియోజకవర్గం మెమ్మవ్ మండలంలో పెద్దపల్లి నియోజకవర్గంలోని మెమ్మవ్ మండలం లో జిల్లా పరిషత్ నిధులతో మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమంలో పెద్దపల్లి శాసన సభ్యులు కైలే అనిల్ కుమార్ మెమ్మవ్ మండలం జెడ్.పి.టి.సి సభ్యులు,మండల పరిషత్ అధ్యక్షులు, సర్పంచ్ లతో కలిసి పాల్గొని లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగింది. మెమ్మవ్ మే మెమ్మవ్ మండలంలోని వాలంటీర్లకు వందనం.కార్యక్రమం లో భాగంగా వరుసగా 3వ ఏడాది ఉత్తమ గ్రామ,

వార్డు సచివాలయ వాలంటీర్లకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన సేవా మిత్ర, సేవ రత్న, సేవ వజ్ర అవార్డులను అందజేయడం జరిగింది. మెమ్మవ్ మండల పరిషత్ సర్వసాధ్య సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణా జిల్లా పరిషత్ వైర్పర్సన్ ఉప్పాల హారిక, పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ.కైలే అనిల్ కుమార్ తో కార్యక్రమంలో స్థానిక మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు కృష్ణా జిల్లా పరిషత్ వైర్ పర్సన్ శ్రీమతి ఉప్పాల హారిక రాయి.

బట్టాపూర్ అక్రమ క్వారీ లో 400 కోట్ల రూపాయల కుంభకోణం

అక్రమ క్వారీలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మరియు వారి బంధువుల హస్తం

నిజామాబాద్, మే 26 (యదార్థవాది) నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఎర్రట్ల మండలం బట్టాపూర్ గ్రామంలోని అక్రమ క్వారీ గురించి ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. బాల్కొండ బిజెపి నాయకులు డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ గత వారం రోజుల కింద ఇదే అక్రమ క్వారీలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయని వెంటనే %జుూ% సర్వే చేయాంని నిజాలు నిగ్గు తెల్చాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్ కి ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు. బట్టాపూర్ అక్రమ క్వారీ గురించి ఇప్పుడే అందిన మరొక సమాచారం గురించి ప్రెస్ మీట్ నిర్వహించడం జరుగుతుంది అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా లభించిన సమాచారం మేరకు అక్రమ క్వారీ కి 9280 క్యూబిక్ మీటర్ల అనుమతి మాత్రమే ఉంది మరియు క్వారీ నడపానికి పర్యావరణ అనుమతి కూడా లేదన్నారు. 24-09-2022 నాడు గనుల శాఖ డైరెక్టర్ జనరల్ అప్పటి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శ్రీ సోమేశ్ కుమార్ కి ఈ బట్టాపూర్ క్వారీ లో పెద్దఎత్తున అక్రమాలు జరుగుతున్నాయి మీరు తగు చర్యలు తీసుకొని వెంటనే క్వారీ ని పరిశీలించమని ఒక లేఖ రాయడం జరిగిందన్నారు. అప్పుడు సోమేశ్ కుమార్ వెంటనే నిజామాబాద్ గనుల శాఖ ADకి ఆ బట్టాపూర్ క్వారీని ముఖ్యమైన అంశంగా పరిగణలోకి తీసుకొని వెంటనే పరిశీలించి విచారణ పంచించమని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. గనుల శాఖ AD ఆ క్వారీ ని పరిశీలించిన తర్వాత చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ కి సమర్పించిన నివేదికలో క్వారీ లీజుదారున్ని ప్రశ్నిస్తే జప్తిన సమాచారం మేరకు ఈ క్వారీ లో 90 శాతం కంకర ని వినియోగించడం జరిగిందని మరియు ఆ కంకరను R&B శాఖకు సంబంధించిన 34 పనులకు వినియోగించడం జరిగిందన్నారు అంతేకాకుండా 1st ఏప్రిల్ 2021 నుండి 30th నవంబర్ 2021 వరకు 1,15,50,679/- రూపాయలు ప్రభుత్వానికి పన్ను చెల్లించడం జరిగిందని తెలిపారన్నారు.



ఒక క్యూబిక్ మీటర్ కి 75/- రూపాయల చొప్పున ప్రభుత్వానికి పన్ను చెల్లించాలి, వాళ్లకు ఉన్న అనుమతి 9280 క్యూబిక్ మీటర్లు మాత్రమే దీన్ని బట్టి చూస్తే వాళ్ళు చెల్లించిన మొత్తాన్ని అంచనా వేస్తే అనుమతి కి మించి 1,54,000 క్యూబిక్ మీటర్ల వరకు అక్రమంగా తవ్వడం చేశారని మండిపడ్డారు. లీజుదారులు ఈ క్వారీని దాదాపు 8 సంవత్సరాలనుండి నడుపుతున్నారని ఆ విధంగా చూస్తే సుమారు ఇప్పటివరకు 20 లక్షల క్యూబిక్ మీటర్ల వరకు అనుమతికి మించి అక్రమంగా తవ్వడం చేశారని విమర్శించారు. ఈ 20 లక్షల క్యూబిక్ మీటర్ల అక్రమంగా తవ్విన కంకరకు ఒక క్యూబిక్ మీటర్ కంకర ను 2000/- రూపాయల చొప్పున R&B శాఖకు 400 కోట్ల రూపాయలకు అమ్ముకున్నారని అన్నారు. R&B శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రోద్బలంతోనే ఇంత పెద్ద కుంభకోణం జరిగిందని మండిపడ్డారు. ఈ అక్రమ క్వారీ లీజుదారులు కూడా మంత్రి ప్రశాంత్ రెడ్డి కి దగ్గర బంధువులే అని విమర్శించారు. ఇంత పెద్ద కుంభకోణం ఈ ఒక్క ప్రాంతంలోనే జరిగితే రాష్ట్ర R&B శాఖ మంత్రిగా ఉన్న వేముల ప్రశాంత్ రెడ్డి ఇంకెన్ని చోట్ల ఇలాంటి దురాగతాలకు పాల్పడ్డారోఅనిప్రశ్నించారు. మాట మాట్లాడితే అభివృద్ధిలో పోటీపడదాం అనేమంత్రిఇదేనామీరు చేసిన అభివృద్ధి అని విమర్శించారు. ఇదొక్కటేకాదుఇటీవలేఒక్కనిసేమాదుచోట్లఇలాఎలకాలకు శంకుస్థాపనలు చేసారన్నారు, ప్రజాధనాన్ని వృధాగా దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిసారి రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ కాళ్ళ మొక్కి అభివృద్ధి పనులు తీసుకొచ్చిన అని నిజామాబకవర్గ ప్రజలను మాయచేస్తున్నారని అభివృద్ధి కోసం కాళ్ళుమొక్కుడం కాదు మంత్రి చేసిన అవినీతి, అక్రమాల చిట్టా మొత్తం కెసిఆర్ దగ్గర ఉందని కాళ్ళు మొక్కుకున్నారని విమర్శించారు. ఎవరికైనా తల్లితండ్రుల పోలికలు వస్తాయి కానీ మన మంత్రి గారికి మాత్రం బావ అని చెప్పుకొని తిరిగే నాయకులు వచ్చారుగదా అనుకుంటే ఎక్కడ దనిన అభివృద్ధి పేరుతో అక్రమాలు చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి ని సూటిగా ప్రశ్నిస్తూ 2014లోని అప్పటిన్న ఇప్పుడు నీ అస్తులెన్ని అని ప్రశ్నించారు. ఇప్పటికైనా మంత్రి ప్రశాంత్ రెడ్డి ఈ అక్రమ క్వారీలో తన ప్రమేయం ఏమైనాఉందాలేదా అనేది ప్రజల ముందుకు వచ్చి సమాధానం చెప్పాలన్నారు. లేనియెడల్లోతక్షణమేరాజీనామా చేసి రాజకీయ సన్యాసం తీస్కొని రాష్ట్రం నియోజకవర్గ ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంకర్ లక్ష్మీనారాయణ, డిచ్ పల్లి ఎంపీపీ గడ్డే భూమన్న, బిజెపి నియోజకవర్గ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రవంత రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి న్యాలం రాజు, బీజేపీజిల్లా జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, బోధన్ నియోజకవర్గ నాయకులు వర్లే మోహన్ రెడ్డి, బాల్కొండ అసెంబ్లీ కన్వీనర్మలాల్గన్నారుమోహన్,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యదార్థవాది NEWS తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను
తెలంగాణ - ఆంధ్రప్రదేశ్
తెలుగు రాష్ట్రాల్లో జిల్లాల వారిగా
స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా స్టాఫ్ ఫొటోగ్రాఫర్లు,
జిల్లా క్రైమ్ రిపోర్టర్లు,
నియోజకవర్గం ఆర్సీ ఇంఛార్జిలు
మరియు మండల రిపోర్టర్లు కావలెను.
సీనియర్ రిపోర్టర్లకు
ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించగలరు:
63025 46622 / 90107 87408

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardh